నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com



హైదరాబాద్ ఆదివారం 29-11-2020 RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-2020 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :27 సంచిక:102 పేజీలు: 4 వెల: రూ.1/-

జైడస్ బయోటెక్ పార్క్‌లో ప్రధాని పరిశీలన

కోవిడ్ వ్యాక్సిన్‌పై శాస్త్రవేత్తలతో చర్చలు
శాస్త్రవేత్తల బృందానికి మోడీ అభినందనలు

అహ్మదాబాద్,నవంబర్28(ఆర్ఎన్ఎ): ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గుజరాత్‌లోని అహ్మదాబాద్ చేరుకుని, ఇక్కడి జైడస్ బయోటెక్ పార్క్‌లో కోవిడ్-19 వ్యాక్సిన్ తయారీపై సమీక్షించారు. వ్యాక్సిన్ తయారుకు కృషి చేస్తున్న శాస్త్రవేత్తలను అభినందించారు. ఆయన హైదరాబాద్‌లోని భారత్ బయోటెక్, పుణెళిలోని సీరం ఇన్‌స్టిట్యూట్‌లలో ఈ వ్యాక్సిన్ తయారీ పురోగతిని సమీక్షిస్తారు. వ్యాక్సిన్ అభివృద్ధి, తయారీ పక్రియలపై స్వయంగా సమీక్షించేందుకు ఆయన శనివారం ఈ మూడు నగరాల్లోనూ పర్యటిస్తున్నారు. కోవిడ్-19పై పోరాటంలో కీలక దశకు చేరుకోవడంతో మోదీ వ్యక్తిగతంగా ఈ వ్యాక్సిన్ తయారీపై అవగాహన ఏర్పరచుకోవడం వల్ల నవాళ్ళను ఎదుర్కొనేందుకు తీసుకోవలసిన చర్యలను రూపొందించవచ్చు. ఆయన శాస్త్రవేత్తలతో మాట్లాడి, వ్యాక్సిన్ తయారీలో ప్రస్తుత పరిణామాలను తెలుసుకుంటారు. కోవిడ్-19 వ్యాక్సిన్ తయారీ సంస్థల సందర్శనలో భాగంగా శనివారం మొదట జైడన్ బయోటెక్ పార్క్‌లో మోదీ శాస్త్రవేత్తలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన ఓ ట్వీట్ చేశారు. జైడస్ క్యాడిలా అభివృద్ధి చేస్తున్న దేశవాళీ డీఎన్ఏ ఆధారిత వ్యాక్సిన్ గురించి మరింత తెలుసుకోవడానికి అహ్మదాబాద్‌లోని జైడస్ బయోటెక్‌ను సందర్శించాను. ఈ కృషి వెనుక ఉన్న బృందాన్ని అభినందిస్తున్నాను. ఈ ప్రస్థానంలో వారికి మద్దతివ్వడానికి భారత ప్రభుత్వం చురుగ్గా కృషి చేస్తోందని పేర్కొన్నారు.

భారత్ బయోటెక్ సందర్శించిన సందర్భంగా అక్కడి శాస్త్రవేత్తలతో భేటీ అయిన ప్రధాని మోడీ

హైదరాబాద్‌లో ఉన్న ప్రతి ఒక్కరూ మా బిడ్డలే: సీఎం కేసీఆర్

హైదరాబాద్, నవంబర్ 28:సభకు విచ్చేసిన అశేష ప్రజానీకాన్ని ఉద్దేశించి సీఎం మాట్లాడుతూ.. అందరికీ తానొకటే మాట విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలు చాలా జరుగుతుంటాయి. సందర్భాలు చాలా వస్తుంటాయి.. పోతుంటాయన్నారు. ఎన్నికల్లో విచక్షణ అధికారాన్ని వినియోగించి పార్టీలకు ఓటేసే ముందు ప్రజలు ఆలోచించాలని కోరారు.

ఒక పార్టీ, ఒక ప్రభుత్వం, ఒక నాయకుడు ఎలా ఆలోచిస్తున్నారు. ఎలా పనిచేస్తున్నారు. వాళ్ల దృక్పథం ఎలా ఉంది. వాళ్ల వైఖరి ఏ విధంగా ఉంది. వాళు ఏ విధంగా అభివృద్ధిపై ఆలోచిస్తున్నారు. భవిష్యత్తు కోసం వాళ్లు అవలంభిస్తున్న విధానాల మీద చర్చ జరగాలే. వాళ్లు వాళ్లు ప్రతిపాధించుకున్న ఎజెండా మీద చర్చ జరగాలి. అట్లా జరిగినప్పుడు మాత్రమే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందన్నారు. మంచి మంచి నిర్ణయాలు వస్తాయన్నారు. మంచి పార్టీలు ఎన్నుకోబడతాయన్నారు. అప్పుడే పనిచేసేవాళ్లు చాలా మంది పుట్టుకొస్తారు. ప్రజలకు సేవ చేయడంలో పోటీతత్వం పెరుగుతుంది. తద్వారా సమాజానికి, ప్రజలకు చాలా మేలు జరుగుతుంది. ప్రపంచవ్యాప్తంగా అవలంభిస్తున్న పద్ధతి ఇదేనని సీఎం పేర్కొన్నారు. హైదరాబాద్ మహానగరంలో ఉన్న ప్రతి ఒక్కరూ మా బిడ్డలేనని టీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ తెలిపారు. ఎల్బీ స్టేడియంలో టీఆర్ఎస్ గ్రేటర్ ఎన్నికల ప్రచార సభలో సీఎం పాల్గొని ప్రసంగించారు. టీఆర్ఎస్ ఉద్యమ బాధ్యత ముగిసింది, రాజకీయ పరిణతి సాధించిందని పేర్కొన్నారు.

'హైదరాబాద్ గడ్డపై ఉన్న ప్రతి బిడ్డా మావారే అని చెప్పాం. దేశం నలుమూలల నుంచి వచ్చిన వారిని మా బిడ్డలుగానే చూస్తున్నాం. ప్రభుత్వం ఎలా పనిచేస్తోంది? అనే చర్చ ప్రజల్లో జరగాలి. ప్రభుత్వ పనితీరుపై చర్చ జరిగినప్పుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది. ఓటు వేసేముందు ప్రజలు విచక్షణతో ఆలోచించాలి. పార్టీలకు ఓటు వేసేముందు ప్రజలు ఆలోచించాలి. అప్పుడే మంచినేతలు రాజకీయాల్లో ఉంటారు. ఎన్నికలు చాలా జరుగుతుంటాయి. ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో చర్చ జరగాలి. నాయకుల పనితీరును చూసే ఓటు వేయాలి. ప్రజలు విచక్షణతో ఆలోచించి ఓటు వేయాలని' సీఎం కోరారు.

'హైదరాబాద్ చైతన్యవంతమైనది.. చరిత్ర ఉన్నది. తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ నంబర్‌వన్ అని కేంద్రం చెప్పింది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత మనం సాధించిన తొలి ఘనత విద్యుత్. తాగునీటి సమస్యకు భరతవాక్యం పలికాం. ఎంతో కృషి, పట్టుదలతో కోతలు లేని విద్యుత్ అందిస్తున్నామని' సీఎం చెప్పారు. రాబోయే కొద్ది నెలల్లో హైదరాబాద్ నగరానికి 24 గంటలు నీళు సరఫరా చేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించారు. హైదరాబాద్‌లో గతంలో జరగని అభివృద్ధి ఇప్పుడు జరుగుతోందని..మరోసారి జీహెచ్ఎంసీ ఎన్నికల్లో టీఆర్ఎస్ గెలిపించండి అని కేసీఆర్ కోరారు.

'నగర ప్రజలు, పేదలకు కేసీఆర్ అందించిన కానుక ఉచిత తాగునీరు. అపార్ట్‌మెంట్లలో ఉన్న ప్రతి కుటుంబానికి 20వుల లీటర్ల ఉచిత మంచినీరు పథకం అమలు చేస్తాం. ఐదేళ్లలో మిషన్ భగీరథ పూర్తి చేశాం. మేం ఇస్తున్న రైతుబంధు ఏ రాష్ట్రంలోనైనా ఉందా? ప్రతీ రైతు కుటుంబానికి రూ.5లక్షల రైతుబీమా అమలు చేస్తున్నాం. యావత్ నగర ప్రజల కోసం 350 బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేశాం. కులమతాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అమలు చేస్తున్నాం. కల్యాణలక్ష్మి, కంటి వెలుగు పథకాలు ఎక్కడా లేవు. కేసీఆర్ కిట్ అన్ని వర్గాల ప్రజలకు అందిస్తున్నాం.

కేసీఆర్ కిట్టు..సూపర్ హిట్టు' అని కేసీఆర్ పేర్కొన్నారు.

దోబీఘాట్లు, సెలూన్లకు ఉచిత విద్యుత్ ఇస్తాం. దేశంలో ఎక్కడాలేని విధంగా వెయ్యి గురుకుల పాఠశాలలు ప్రారంభించాం. కరోనాతో రాష్ట్రానికి రూ.52వేల కోట్ల ఆదాయం కోల్పోయినా ఎక్కడా సంక్షేమ పథకాలు ఆపలేదు. హైదరాబాద్ కోసం కేంద్రాన్ని అడిగినా పట్టించుకోలేదు. హైదరాబాద్ నగరం అశాస్త్రీయంగా పెరిగింది. సరైనా మౌలిక వసతులు లేకుండా కాలనీల నిర్మాణాలు జరిగాయి. వరదల నుంచి హైదరాబాద్‌ను కాపాడుకోవాలి. దీని కోసం ఏటా 10వేల కోట్లు కేటాయిస్తామని' సీఎం చెప్పారు.

ఆర్టీసీ బస్సు ఢీ.. ఇంజినీరింగ్ విద్యార్థి మృతి

మేడ్చల్-మల్కాజిగిరి, నవంబర్ 28: ఆర్టీసీ బస్సు ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టగా ఓ విద్యార్థి మృతి చెందాడు. మరో విద్యార్థికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ సంఘటన జిల్లాలోని ఘట్‌కేసర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్స్పెక్టర్ ఎన్. చంద్రబాబు తెలిపిన వివరాల ప్రకారం..ఘట్‌కేసర్ పోలీసు స్టేషన్ పరిధి మాధవరెడ్డి బ్రిడ్జి సమీపంలో అవుషాపూర్ నుంచి ఘట్‌కేసర్ వైపు వస్తున్న ద్విచక్రవాహనాన్ని ఎదురుగా వచ్చిన ఆర్టీసి బస్సు ఢీకొట్టింది. దింతో ద్విచక్రవాహనం నడుపుతున్న హర్ష నాయక్‌కు తీవ్ర గాయాలు కాగ వెనుకాల కూర్చున్న ఇస్లావత్ రాంకిషన్(26) మృతి చెందాడు.

సంగారెడ్డి జిల్లా శేరిదామరిగిద్ద గ్రామం గోప్యా నాయక్ తండాకు చెందిన ఇస్లావత్ రాంకిషన్ కుషాయిగూడలో తన మిత్రుడు హర్ష నాయక్ తో కలిసి ఉంటున్నాడు శనివారం ఉదయం ద్విచక్రవాహనంపై ఇద్దరు మిత్రులు మండల పరిధి అవుషాపూర్‌లోని విజా&జన భారతి ఇంజినీరింగ్ కళాశాలలో పరిక్షలు రాసేందుకు వచ్చారు. పరీక్షలు రాసిన అనంతరం తిరిగి వెళ్తుండగా ప్రమాదం జరిగింది.

ప్రమాదంలో హర్ష నాయక్ తీవ్ర రక్త గాయాలు కాగ ఇస్లావత్ రాంకిషన్ తలకు, శరీరం వెనుక భాగంలో తీవ్ర గాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం భువనగిరి ప్రభుత్వ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతు రాంకిషన్ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఆర్టీసీ బస్సు అతివేగమే ప్రమాదానికి కారణమని తెలిపారు.. మృతుడి సోదరుడు ఇస్లావత్ సర్దార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

కాళేశ్వరంలో శనిత్రయోదశి పూజలు

జయశంకర్ భూపాలపల్లి, నవంబర్28 (ఆర్ఎన్ఎ): జిల్లాలోని కాళేశ్వర -ముక్తేశ్వర స్వామి వారి ఆలయం భక్తులతో కిటకిటలాడుతున్నది.

కార్తీక మాసంలో వచ్చిన శని త్రయోదశి సందర్భంగా భక్తులు భారీగా తరలి వస్తున్నారు. గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించి పూజలు చేస్తున్నారు. కోరిన కోరికలు తీర్చాలని తమ ఇష్ట దైవానికి మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం 6 గంటల నుంచి భక్తులు నవగ్రహాల వద్ద పూజల కోసం భక్తులు బారులు తీరారు. కొవిడ్ నిబంధనల మేరకు ఆలయ కమిటీ తగు ఏర్పాట్లను పూర్తి చేసింది. ఇదిలావుంటే శనిత్రయోదశిని పురస్కరించుకుని అనేక ఆలయాల్లో నవగ్రహాలకు తైలాభిషేకాలు జరిగాయి.

గ్రేటర్ ఎన్నికల్లో 104 స్థానాలకు పైగా గెలుస్తాం : మంత్రి తలసాని

హైదరాబాద్, నవంబర్ 28: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుస్తుందని రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఎల్బీ స్టేడియంలో సీఎం కేసీఆర్ ప్రగతి శంఖారావం సభలో పాల్గొన్న మంత్రి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. హైదరాబాద్ జంట నగరాల్లో గతంలో 99 స్థానాలను కైవసం చేసుకున్నాం. ఈసారి 104 స్థానాలకు పైగా గెలుస్తున్నామన్నారు. టీఆర్ఎస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. రాష్ట్రం ఏర్పాటు అనంతరం సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఒకవైపు సంక్షేమ కార్యక్రమాలు, మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలు పరుగులు తీయిస్తున్నట్లు తెలిపారు.

కల్యాణలక్ష్మి, షాదీముబారక్, పెన్షన్లు, రోడ్లు, ఫ్లైఓవర్లు, పార్కులు, బస్తీ దావాఖానాలు, సీసీటీవీ కెమెరాలు, ఎల్ఈడీ లైట్లు ఇలా ప్రతీ సౌకర్యాన్ని కల్పించుకుంటున్నామన్నారు.

ఢిల్లీ నుంచి వచ్చిన కేంద్ర మంత్రులు, ఇక్కడి బీజేపీ నాయకులుగానీ పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడుతున్నారు. కరోనా వైరస్ గానీ, లాక్‌డౌన్ సమయంలో గానీ, వరదలు చుట్టుముట్టినప్పుడు గానీ మన ప్రభుత్వమే ప్రజలను ఆదుకుందన్నారు . సబ్బండ వర్గాలు సంతోషంగా ఉండాలనేది మన సీఎం కేసీఆర్ సంకల్పం అన్నారు. అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమంలో ప్రజలకు చేరువగా ఉన్నామన్నారు. హైదరాబాద్‌కు ఏం చేసినరో మాట్లాడకుండా కేవలం తిట్టే కార్యక్రమమే పెట్టుకుంది బీజేపీ అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు నగరానికి ఏం చేశారో చెప్పాలన్నారు. ఐటీ సెక్టార్, పరిశ్రమలతో సిటీ వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. అభివృద్ధిని కొనసాగించేందుకు జంటనగరాల ప్రజలు టీఆర్ఎస్‌కు పట్టంకట్టాలని కోరారు. ఆలోచించి డిసెంబర్ 1న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసిన గెలిపించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

భాగ్యనరగం అంటే కెటిఆర్‌కు కోపం

తెలంగాణలో కెసిఆర్ ఫ్యామిలీ సర్కార్
కాంగ్రెస్‌కి ఓటేస్తే.. టీఆర్ఎస్‌కి వేసినట్లే...
టీఆర్ఎస్‌కి ఓటేస్తే.. ఎంఐఎంకి వేసినట్లే
మీడియా సమావేశంలో బిజెపి ప్రతినిధి సంబిత్ పాత్రా

హైదరాబాద్,నవంబర్28(ఆర్ఎన్ఎ): హైదరాబాద్‌ను భాగ్యనగర్ అంటే యువరాజ్ కేటీఆర్ నారాజయ్యారని జీజేపీ జాతీయ అధికార ప్రతినిధి, ఓఎన్‌జీసీ స్వతంత్ర డైరెక్టర్ సంబిత్ పాత్ర అన్నారు. తాను మాత్రం భాగ్యనగర్ అని గర్వంగా చెబుతానని స్పష్టం చేశారు. తెలంగాణలో కేసీఆర్ ఫ్యామిలీ, కేసీఆర్ దోస్త్ సర్కార్ నడుస్తోందని ఆయన ఎద్దేవా చేశారు. జీహెచ్ఎంసీ ఎన్నికల సందర్భంగా హైదరాబాద్‌కు వచ్చిన ఆయన నాంపలిలోని బీజేపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. మేం జీహెచ్ఎంసీ ఎన్నికలలో పోరాడుతున్నాం.

టీఆర్ఎస్ వాళ్లు మాత్రం ప్రైవేట్ లిమిటెడ్ మున్సిపల్ అంటే ఫ్యామిలీ అండ్ ఫ్రెండ్ మున్సిపల్ కార్పొరేషన్ ఎలక్షన్స్ ఎన్నికల్లో పోరాడుతున్నారు. కాంగ్రెస్‌కి ఓటేస్తే.. టీఆర్ఎస్‌కి వేసినట్లే. టీఆర్ఎస్‌కి ఓటేస్తే.. ఎంఐఎంకి వేసినట్లేనని అన్నారు. అభివృద్ధి చేసే బీజేపీ మేయర్ కావాలో లేక మతతత్వ ఎంఐఎం మేయర్ కావాలో ప్రజలు ఆలోచించాలన్నారు. ఎంఐఎంతో పొత్తులేకపోతే తెలంగాణలో 17 ఎంపీ సీట్లుంటే.. కారు సారూ 16 అని ఎందుకు అన్నాడు. కార్ పంచర్ అయింది సార్. ఫార్మ్ హౌస్‌లో కూర్చొని ఎగ్జిట్ పోల్ చేస్తే 16 ఎంపీ సీట్ల సంఖ్య 9కి తగ్గింది. బీహార్‌లో కూడా వర్క్ ఫ్రం హోం ఎగ్జిట్ పోల్ చేశారు. అందుకే ఫెయిల్ అయింది. భారత్ మాతాకు జై, హిందూస్తాన్, భారత్ అనే పదాలు అనను అనే ఎంఐఎంని ఓడించాలి. ఓవైసీ ఒక నయా జిన్నా. భాగ్యనగర్ గడ్డ మీది నుంచి అడుగుతున్న మోడీని ప్రధానిగా గుర్తిస్తావా లేదా? ఓవైసీ స్పష్టం చేయాలి. కేటీఆర్ మా పర్మిషన్ లేకుండా ఓల్డ్ సిటీకి ఎలా వచ్చాడని ఎంఐఎం అడుగుతుంది. ఓల్డ్ సిటీకి రావాలంటే వీసా తీసుకొని రావాలా? ఇక్కడ ఓవైసీ సీఎం అని ఎంఐఎం నేతలు అంటున్నారు. పాత బస్తీ మాదే, న్యూ బస్తీ మాదే. హైదరాబాద్‌లో అకాల వర్షాల వల్ల 80 మంది మరణించారు. దీనికి ఎవరిది బాధ్యతని ప్రశ్నించారు. వరద బాధితులకు 10 వేల రూపాయల సాయం ఇవ్వకుండా జేబులో వేసుకున్నారు. వరదసాయంలో పెద్ద కుంభకోణం జరిగింది' అని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో కూర్చొని పాతబస్తీ మిత్రునికి సలాం కొడుతున్నారని సంబిత్ పాత్రా ధ్వజమెత్తారు. భాగ్యనగరానికి రావడం నా అదృష్టం. భాగ్యనగరం ఒక కుటుంబానికే పరిమితమయ్యింది. దుబ్బాకలో కేసీఆర్ నివాసం ఉంది. అక్కడ బీజేపీ గెలిచింది. సర్కార్ కాదు. కార్‌కి పంక్చర్.. సర్ ఫామ్ హౌస్‌కి పరిమితం. ఏనాడు భారత్ అనని ఒవైసీని గెలిపిస్తే హిందూస్తాన్‌ను మార్చేస్తారు. సెప్టెంబర్ 17ను అధికారికంగా ఎందుకు నిర్వహించరు. అంటూ ప్రశ్నలు సంధించారు. భాగ్యలక్ష్మి గుడికి తాళాలు వేశారు. అంటే పాతబస్తీ వేరే దేశంలో ఉందా.. వీసా తీసుకొని రావాలా..?. పాతబస్తీలోకి రావాలంటే ఎంఐఎం అనుమతి కావాలా..?. అలాంటి వాళ్లకు బుద్ధి చెప్పాలి. అందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లన్నారు. పట్టుమని ఇప్పటిదాకా 1,500 మందికి రాలేదు. ఇలా అయితే 50 ఏళ్లకు అయినా ఇళ్లు రావు. ప్రగతి భవన్‌లో అపరిమితంగా బెడ్‌రూమ్‌లు. సాధారణ జనాలకు మాత్రం ఇళ్లు లేవు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద దేశవ్యాప్తంగా ఇళు నిర్మించి ఇస్తున్నాం. ఇక్కడ మాత్రం కేసీఆర్ ఇవ్వడం లేదు. కనీసం ఇటుక ఇవ్వలేదు. ఫొటోల కోసమే కేటీఆర్ వరదల్లో ఫోజులిచ్చారు. గ్లోబల్ హైదరాబాద్‌ను వరదల్లో ముంచారు. మీ కబ్జాల వల్ల 80 మంది మరణించారు. వరద సాయం పెద్ద స్కామ్. అందరూ ఎన్నికల్లో ఓటువేసి ప్రజాస్వామ్యాన్ని గెలిపించండి' అని జీహెచ్ఎంసీ ఓటర్లను సంబిత్ పాత్రా కోరారు.

కెసిఆర్‌ను సభలోనే చూసుకోండి

మళ్ళీ కావాలన్న కనిపించరు: విజయశాంతి సెటైర్లు

హైదరాబాద్,నవంబర్28(ఆర్ఎన్ఎ): జీహెచ్ఎంసీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం కేసీఆర్ సభపై సీనియర్ రాజకీయ నాయకురాలు విజయశాంతి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. 'నేటి సభలోనే ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఒకసారి చూసుకోండి. మళ్లీ... ఎప్పుడు కనిపిస్తారో? ఇప్పట్లో ఎన్నికలు లేకుంటే వారు కనబడేది, వినబడేది అసాధ్యమే. సీఎం కేసీఆర్ ఇచ్చే కామెడీ వాగ్దానాల ద్వారా ప్రజలకు ఏదో కొంత ఉపశమనం లభించే అవకాశం ఉంది. అయితే... ఎప్పటిలాగే హామీల అమలు ఏమీ ఉండదని మనకు తెలిసిందే' అంటూ సీఎం కేసీఆర్ వ్యవహార శైలిపై విజయశాంతి సెటైర్లు విసిరారు.

హైదరాబాద్ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి

మత విద్వేషాలతో లబ్దిపొందాలని చూస్తున్న బీజేపీ
హైదరాబాద్ అభివృద్ధికి కేంద్రం పైసా ఇవ్వలేదు
హైదరాబాద్‌లో విద్యుత్,మంచినీటి,రోడ్ల సమస్యలు తీర్చాం
'వైబ్రంట్ హైదరాబాద్' కార్యక్రమంలో మంత్రి కెటిఆర్

హైదరాబాద్,నవంబర్28(ఆర్ఎన్ఎ): హైదరాబాద్ అభివృద్ధికి నిబద్ధతతో పనిచేస్తున్నామని, మరోమారు ఈ ఎన్నికల్లో గెలపించి ఆశీర్వదించాలని మంత్రి కేటీఆర్ అన్నారు. సంక్షేమ పథకాలతో పేదలను అన్నిరకాలుగా ఆదుకుంటున్నామని చెప్పారు. అలాగే నగరాన్ఇన విశ్వనగరంగా మార్చేలా అనేక కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. బేగంపేటలోని మ్యారిగోల్డ్ హోటల్‌లో జరిగిన 'వైబ్రంట్ హైదరాబాద్' కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీజేపీ మత విద్వేషాలతో లబ్దిపొందాలని చూస్తున్నదని కేటీఆర్ ఆరోపించారు. బీజేపీ, ఎంఐఎం కూల్చివేస్తామంటున్నాయి కానీ.. నిర్మిస్తామనడం లేదని చెప్పారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కేంద్రం నుంచి ఒక్కపైసా తీసుకురాలేదని విమర్శించారు. గత ఆరేండ్లలో తెలంగాణ రూ.2.72 లక్షల కోట్లు కేంద్రానికి పన్నులు కట్టిందనీ, కేంద్రం మాత్రం రాష్ట్రానికి తిరిగిచ్చింది రూ.1.4 లక్షల కోట్లేనని ఆగ్రహం వ్యక్తంచేశారు. కరోనా సమయంలో ప్రధాని మోదీ ప్రకటించిన 20 లక్షల ప్యాకేజీలో ఇక్కడెవరికీ పైసా లేదని విమర్శించారు. పెద్దనోట్ల రద్దు,

జీఎస్టీ వల్ల 8 క్వార్టర్లు ఆర్థిక వ్యవస్థ నష్టపోయిందన్నారు. ఆరేండ్ల క్రితం హైదరాబాద్‌లో వ్యాపారులకు అనేక అనుమానాలు ఉండేవని చెప్పారు. ఉద్యమపార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు ఎలా అభివృద్ధి చేస్తారని అనుమానాలు వ్యక్తంచేశారని తెలిపారు. కిరణ్ కుమార్ రెడ్డి హయాంలో కరెంట్ కోతలకు వ్యతిరేకంగా పారిశ్రామికవేత్తలు ధర్నాలు చేశారు. అయితే టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే కరెంట్ సమస్యను తీర్చామన్నారు. తలసరి విద్యుత్ వినియోగంలో దేశంలోనే తెలంగాణ ముందుందని చెప్పారు. అత్యధిక విద్యుత్ వినియోగం అభివృద్ధికి సూచిక అని వెల్లడించారు. అలాగే నగరంలో తీవ్రంగా ఉన్న మంచి నీటి సమస్యను పరిష్కరించామన్నారు. భాగ్యనగరంలో తాగునీరు, విద్యుత్ సమస్యను పరిష్కరించినట్లు మంత్రి కేటీఆర్ తెలిపారు.

రోడ్ల కోసం మూడంచెల ప్రణాళికతో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. నగరంలో ఎక్కడ చూసినా ఫ్లై ఓవర్లు, అండర్‌పాస్‌లు కడుతున్నట్లు వెల్లడించారు. ప్రధాన రోడ్లపై రద్దీ తగ్గించేందుకు లింక్ రోడ్లు కూడా వేస్తున్నామన్నారు. నగరంలో 50శాతం రోడ్లను బాగు చేశామని. అలాగే ఎక్కడా విద్యుత్ సమస్యలు రాకుండా చేశామని స్పష్టం చేశారు.

శివారు ప్రాంతాల్లో ఇంకా డ్రైనేజ్ వ్యవస్థ రాలేదన్నారుపేదలకోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, మనందరి కోసం పనిచేసే పారిశుధ్య కార్మికుల వేతనాలు రెట్టింపు చేశామని తెలిపారు. సామాన్యుల వైద్యం కోసం బస్తీ దవాఖానలు ప్రారంభించామని చెప్పారు. అన్నపూర్ణ క్యాంటీన్లు, కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్ వంటి పథకాలు అమలుచేస్తు న్నామన్నారు. మంచినీటి సమస్యను 95 శాతం పరిష్కరించామని చెప్పారు. ప్రసూ తి, శిశు మరణాల రేటును తగ్గించడంలో తెలంగాణ సఫలమయ్యిందన్నార్లు. ÷÷-లఓల్గ÷వర్లు, లింక్‌రోడ్లు, అండర్‌పాస్‌లు, కొత్త రోడ్లతో ట్రాఫిక్ సమస్యలకు చెక్‌పెడుతున్నామని తెలిపారు. రోజుకు 2 సెంటీమీటర్లకు మించి వర్షం పడితే హైదరాబాద్ జలమయం అవుతున్నదని, డ్రైనేజీ, సీవేజ్ వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో ఈ సమస్య తలెత్తుతున్నదని చెప్పారు. త్వరలో నాలాలు విస్తరించి ముంపు సమస్యకు పరిష్కరిస్తామన్నారు. ముంబై సహా దేశంలోని అన్ని నగరాల్లో వరద సమస్య ఉందని చెప్పారు. పట్నాలో బీజేపీ ఉపముఖ్యమంత్రి సుశీల్ మోదీ వరదల్లో చిక్కుకుంటే బోట్లో తీసుకొచ్చారని గుర్తుచేశారు. హైదరాబాద్‌లో ఆధునిక వాహనాలతో చెత్త సేకరిస్తున్నామని, ఆ చెత్త నుంచి విద్యుత్, ఎరువులు తయారు చేస్తున్నామని వెల్లడించారు. నగరంలో ఐదు లక్షలకుపైగా సీసీ కెమెరాలతో నిరంతరం నిఘా కొనసాగుతున్నదని చెప్పారు. రెండు మూడేండ్లలో మూసీ నది సుందరీకరణ పూర్తవుతుందని ప్రకటించారు. వచ్చే బ్జడెట్‌లో పరిశ్రమలకు ఇన్సెంటివ్‌లు ఇస్తామని ప్రకటించారు. నిబద్ధతతో అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. పాతబస్తీలో రోహింగ్యాలున్నారని బీజేపీ ప్రచారం చేస్తున్నదని, హైదరాబాద్ రోహింగ్యాలు ఉంటే కేంద్ర ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. రోహింగ్యాలకు ఆధార్, ఓటర్ ఐడీ ఇచ్చింది కేంద్ర ప్రభుత్వమేనని చెప్పారు. ఈ కార్యక్రమానికి అగర్వాల్, మహేశ్వరి, మార్వాడి, గుజరాతీ కమ్యూనిటీ వ్యాపారులు హాజరయ్యారు.

బిజెపిని గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏమిటీ చూపిస్తాం

అత్తాపూర్ ప్రచారంలో ఎమ్మెల్యే రాజాసింగ్

హైదరాబాద్,నవంబర్28(ఆర్ఎన్ఎ): గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చూపిస్తామని గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. ఒక్కసారి బిజెపిని గెలిపిస్తే అవినీతి లేకుండా గ్రేటర్‌లో ప్రజలకు సేవ చేస్తామని అన్నారు. ఆయన శనివారం అత్తాపూర్ బీజేపీ కార్పొరేటర్ అభ్యర్థి సంగీత తరపున డివిజన్‌లో ప్రచారం నిర్వహించారు. ఆ రోడ్ షోలో బీజేపీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. టీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు ప్రజల అభివృద్ధిని మరిచాయని ఆయన ఎద్దేవా చేశారు. గడిచిన 6 ఏళ్లలో టీఆర్ఎస్ మాటలే చెప్పింది తప్ప.. ఏ హామీలు నెరవేర్చలేదు. బీజేపీ కార్యకర్తలను, కాండిడేట్లను టీఆర్ఎస్ నేతలు బెదిరిస్తున్నారు. గ్రేటర్ ఎన్నికల్లో ఓట్ల కోసం టీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు హిందూ,ముస్లింల మధ్య చిచ్చుపెడుతున్నారు. జీహెచ్ఎంసీలో రిలీజ్ చేసిన కోట్ల రూపాయలు టీఆర్ఎస్, ఎంఐఎం నాయకులు వాళ్ల జేబుల్లోనే వేసుకున్నారు. కేసీఆర్ తన కుటుంబ పాలనతో హైద్రాబాద్‌ను వారి కమీషన్‌కి అడ్డాగా మార్చుకున్నారు. కరెంట్ బిల్, వాటర్ బిల్, టాక్స్ కడుతున్న ప్రజల కోసం ప్రభుత్వం ఎటువంటి అభివృద్ధి చెయ్యట్లేదని ఎమ్మెల్యే రాజాసింగ్ ఆరోపించారు.

రాష్ట్ర బీజేపీ నాయకత్వం తనకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆ పార్టీ ఎమ్మెల్యే రాజాసింగ్ అనేకసార్లు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం గ్రేటర్ ఎన్నికల నేపథ్యంలో పార్టీ పెద్దలు ఆయన్ను ఒప్పించినట్లు తెలుస్తోంది. దీంతో ఆయన గ్రేటర్ ప్రచారంలో దూసుకెళ్తున్నారు.

చరిత్రలో నేటినిజం

సం॥ భోగీశ్వర బారాబాబు
ఊగించు చు మానసములను ద్యోగములచే
వేగముగా పరుగెత్తుచు
ప్రాగల్భ్యము నొంది మనకు పరికము పెచ్చెన్!!

(అక్టోబర్ 29 బంగారు పతక గ్రహీత భోగేశ్వరబారువా జన

హైదరాబాద్ అభివృద్ధికి ఓటేయాలి!

నేటినిజం
ఆదివారం 29-11-2020

హైదరాబాద్ గ్రేటర్ ఎన్నికల ప్రచారం ముగింపు దశకు చేరుకుంది. అన్ని పార్టీలు తమ అభిప్రాయాలను ప్రజల ముందుంచాయి. ఎవరిని గెలిపించాలో..హైదరాబాద్ అభివృద్ధికి ఎవరిని ఆదరించాలా అన్నది ఇక ఓటర్ల విజ్ఞతపై ఆధారపసడి ఉంటుంది. అయితే ప్రచారంలో పరస్పర ఆరోపణలు ఆహ్వానించదగ్గ పరిణామం కాదు. ఇది హైదరాబాద్ సమిష్టిని దెబ్బతీసేదిగా చూడాలి. ఈ దేశంలో ఎవరు ఎక్కడైనా నివసించే హక్కు ఉంది. తమ ఇలాఖా అంటూ తొడలు కొట్టే అధికారం ఎవ్వరికీ లేదు. రాజ్యాంగం కల్పించిన హక్కులను ఉల్లంఘించి ప్రచారం చేస్తామంటే..తొడకొడతామంటే ఊరుకోవడానికి ఎవరూ సిద్ధంగా లేరని రాజకీయ పార్టీల నేతలు గుర్తుంచుకోవాలి. హైదరాబాద్ ఓ విశ్వనగరం. దీనికి ఓ బ్రాండ్ ఇమేజ్ ఉంది. ఇక్కడ ఎవరైనా బతకవచ్చు. ఎవరైనా రావచ్చు..పోవచ్చు. అంతేగాని నా జాగీర్ అనడానికి ఎవ్వరికీ అధికారం లేదు. అలాగే అందరి సహకారంతో హైదరాబాద్ అభివృద్ధి చెందుతోంది. ఇక్కడ కావాల్సింది అభివృద్ధి తప్ప మరోటి కాదు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటే అంతర్జాతీయంగా నష్టపోయేదీ మనమే. అందుకే ప్రచారంలో ఇదే ప్రధాన అంశం కావాలి తప్ప మరోటి కాకూడదు. కానీ వర్గాల వారీగా ప్రజలను విడదీసి లబ్దిపొందాలనే సంకుచిత స్వభావం సరికాదు. విమర్శలు ఎలా ఉన్నా అధికార టిఆర్ఎస్ పార్టీ, పురపాలకశాఖ మంత్రి కెటిఆర్ మాత్రం బ్రాండ్ హైదరాబాద్‌ను బాగా ప్రచారం చేయడం ఆహ్వానించదగ్గ పరిణామం. ఓటర్ల మనోగతం ఎలా ఉన్నా బ్రాండ్ దెబ్బతినరాదన్న సంకల్పం మంచిది. రాజకీయ పార్టీలు హైదరాబాద్ బ్రాండ్ పెరగడానికి, పెంచడానికి ఏం చేస్తారో తమ ప్రచారంలో చెప్పివుంటే మంచిది. హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దాలన్నదే టీఆర్ఎస్ తపన, లక్ష్యమని ఐటీ, పురపాలక శాఖల మంత్రి కెటిఆర్ పదేపదే చెబుతూ ప్రచారం చేస్తున్నారు. ఆరేండ్లలో హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందిందని చెప్పారు. మతంపేరిట భావోద్వేగాలను రెచ్చగొట్టే పిచ్చోళ్ల చేతిలో రాయిలా హైదరాబాద్ నగరాన్ని చేయవద్దని ప్రజలను కోరారు. విద్వేషాలు చెలరేగి బ్రాండ్ హైదరాబాద్ ఇమేజ్ దెబ్బతింటే బాధ్యత ఎవరిదని ప్రశ్నించారు. కొట్లాటలు, గొడవలు చెలరేగితే పెట్టుబడులు వెనక్కి పోతాయని ఆందోళన వ్యక్తంచేశారు. నిజానికి ఇది నూటికి నూరుపాళ్లు నిజం. గతంలో అనేక అల్లర్లు గొడవులు చూశాం. మత విద్వేషాలతో నగరం గాయ పడింది. మళ్లీ అలాంటి విద్వేషాలు వస్తే నగరం తట్టుకునేలా లేదు. హైదరాబాద్ ప్రశాంతంగా ఉండడంతో పాటు, వాతావరణం అనుకూలంగా ఉండడంతో పెట్టుబడిదారులు హైదరాబాద్‌వైపు చూస్తున్నారు. ఇక్కడ అనేకానేక కంపెనీలు తమ పెట్టుబడులు పెట్టి దశాబ్దాలుగా హైదరాబాద్‌లో ఐటి పరిశ్రమ బాగా అభివృద్ధి చెందింది. వేలాది మంది యువకులు ఈ పరిశ్రమల్లో ఉద్యోగాలు పొంది బతుకుదెరువు పొందుతున్నారు. ఐటి పరిశ్రమతో పాటు ఫార్మా హబ్ గాను హైదరాబాద్ పరిసర ప్రాంతాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. కరోనా వ్యాక్సిన్ తయారీలో భారత్ బయోటెక్ ముందున్నది. అభివృద్ధి సంబంధిచి హైదరాబాద్‌లో అనేక అడుగులు పడ్డాయి. ఎవరు అధికారంలో ఉన్నా హైదరాబాద్ అభివృద్ధి తనంతట తానుగా ముందుకు సాగుతూ పోతున్నది. ఈ విధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ. తరవాత తెలంగాణలోనూ ప్రభుత్వాలు తీసుకున్న చర్యల వల్ల మొత్తం ప్రపంచమే హైదరాబాద్ వేపు చూస్తుంది. హైదరాబాద్ విశ్వనగరం కావడానికి ఇవన్నీ దోహదపడ్డాయి. అయితే హైదరాబాద్‌లో ఇంకా అనేక

సమస్యలు తిష్టవేసి ఉన్నాయి. ప్రధానంగా హైదరాబాద్‌లో కాలుష్యాన్ని తగ్గించడానికి కాలుష్య రహిత నగరంగా చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సి ఉంది. నగర ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది. దానిపైనా ఆలోచన చేయాలి. సుందరమైన హుస్సేన్ సాగర్ ఇంకా కాలుష్య కాసారంగా కంపు కొడుతోంది. హైదరాబాద్ చుట్టూ ఉన్న వందలాది చెరువుల నిశ్చింతగా ఉన్నాయి. దీంతో రియల్ ఎస్టేట్ కూడా బాగా అభివృద్ధి చెందింది. విదేశీ పెట్టుబడిదారులే కాకుండా ,వివిధ రాష్ట్రాలకు చెందిన పెట్టుబడిదారులు కూడా హైదరాబాద్ నగరంలో పెట్టుబడులు పెట్టడానికి ఉత్సాహం చూపుతున్నారు. గత రెండు ఆక్రమణల కారణంగా మొన్నటి వరదల ప్రభావం ఏ మేరకు ఉందో ... అనుభవంలోకి వచ్చింది. నాలాలను ఆక్రమించి అడ్డదిడ్డంగా ఇళు కట్టేశారు. వీటన్నంటిని తొలగించాల్సి ఉంది. మెట్రో నిర్మాణాన్ని ఇంకా ఇతర ప్రాంతాలకు విస్తరించాల్సిన అవసరం కూడా ఉంది. హైదరాబాద్ మెట్రో తెలంగాణకే గర్వకారణంగా నిలిచింది. ఎందరో ప్రజలకు రవాణా కల్పిస్తోంది. ఇకపోతే ప్రభుత్వం చేపట్టిన హరితహారంలో చెట్ల పెంపకం, వివిధ రోడ్డు ప్రాజెక్టులతో నగరం సుందరంగా తయారవుతోంది. ఏదేమైనా హైదరాబాద్ మహానగరాన్ని కాలుష్యరహిత, సుందర నగరంగా, ఉపాధి అవకాశాల కేంద్ర బిందువుగా, ఐటి హబ్‌గా పారిశ్రామిక కేంద్రంగా, దేశంలోనే ప్రథమ స్థానంలో నిలపడానికి విశ్వనగరంగా తీర్చిదిద్దడానికి అనేక ప్రభుత్వాలు తమ హయాంలో కృషి చేస్తూ వస్తున్నాయి. అదే సమయంలో ఆయా ప్రభుత్వాల లాలూచీతనం వల్ల కూడా హైదరాబాద్ అడ్డదిడ్డంగా తయారయ్యింది. రోడ్లు ఇరుకుగా మారాయి. నాలాలు కనుమరుగయ్యాయి. వీటన్నిటిపైనా చర్చ జరగాలి. ఇలాంటి సమస్యలను అధిగమించడానికి తీసుకునే చర్యలను ఆయా పార్టీలు వివరించాలి. అంతేగాని ప్రచారంలో విద్వేషాలు లేదా, వ్యక్తిగత ఎజెండాలు లేకుండా చూడాలి. ప్రజలు కూడా హైదరాబాద్ అభివృద్ధి ముఖ్యమన్న రీతిలో స్పందించాలి. ఎవరు అధికారంలోకి వస్తే హైదరాబాద్ అభివృద్ధి చెందగలదో ఆలోచన చేయాలి. హైదరాబాద్ బ్రాండ్ ఎవరు పెంచగలరో..ఎవరు తుంచగలరో వివేచన చేయాలి. ప్రధానంగా ప్రతి ఒక్కరూ ఓటేయాలి. సెలవు వచ్చిందని ఇంట్లో పడుకుంటే సరికాదు. ఓటుతో మన నగరాన్ని అభివృద్ధి చేసుకునే అవకాశాలన్ని ఉపయోగించుకోవాలి.

శ్రద్ధాసక్తులు, పట్టుదలతో రెట్టింపుస్థాయిలో కరీంనగర్ పోలీసులకు గుర్తింపు

మియావాకి పద్ధతిలో యాదాద్రి మోడల్ ఫారెస్ట్
హరితహారంలో మొక్కల సంరక్షణలో ఆదర్శప్రాయం
అటవీశాఖ చీఫ్ కన్జర్వేటర్ ఎంజె అక్బర్

కరీంనగర్, నవంబర్ 28 (నేటినిజం ప్రతినిధి):: అటవీశాఖ అధికారులకు అధ్యయన కేంద్రంగా శాస్త్రీయపద్ధతిలో కరీంనగర్ కమిషనరేట్ పోలీస్ శిక్షణ కేంద్రం(సిటిసి)రూపుదాల్చడం కరీంనగర్ కమిషనరేట్ పోలీసులకు గర్వకారణమని అటవీశాఖ చీఫ్ కన్జర్వేటర్ ఎంజె అక్బర్ అన్నారు. ఓపక్క శాంతిభద్రతల పరిరక్షణకోసం సాహసాలతో సహవాసం చేస్తూనే రాష్ట్రవ్యాప్తంగా పోలీస్‌శాఖ ఎక్కడా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టలేదని, ఈ ఘనత కరీంనగర్ పోలీస్ కమిషనర్ విబి కమలాసన్‌రెడ్డి ఆధ్వర్యంలోని బృందానికి దక్కుతుందని పేర్కొన్నారు.

శనివారం నాడు కరీంనగర్, వరంగల్ ఉమ్మడి జిల్లాల పరిధిలోని భూపాలపల్లి, ములుగు, వరంగల్, జనగాం, కరీంనగర్, సిరిసిల్లా, పెద్దపల్లి, జగిత్యాల చెందిన అన్నివిభాగాలకు చెందిన అటవీశాఖ అధికారులు కరీంనగర్ కమిషనరేట్ పోలీస్ శిక్షణ కేంద్రం(సిటిసి)లో మియావాకిపద్ధతిలో యాదాద్రి మోడల్ ప్రాజెక్ట్-1, ప్రాజెక్ట్-2లతోపాటు హరితహారంలో నాటిన మొక్కల సంరక్షణకు తీసుకున్న చర్యలను అధ్యయనం చేసేందుకు ఈ కేంద్రంలో పర్యటించారు. మియావాకి పద్ధతిలో యాదాద్రి మోడల్ ప్రాజెక్ట్-1లో ఒక ఎకరం విస్తీర్ణంలో 12,500, ప్రాజెక్ట్-2లో 1.14ఎకరాల విస్తీర్ణంలో 14,800 33రకాల మొక్కలు నాటడం, హరితహారంలో భాగంగా 2017 నుండి నాటిన మొక్కల సంరక్షణకు తీసుకున్న చర్యలను అధ్యయనం చేసేందుకు పైన పేర్కొన్న జిల్లాలకు చెందిన అన్నిస్థాయిలకు చెందిన అటవీశాఖ అధికారులు ఈ కేంద్రాన్ని శనివారం నాడు సందర్శించారు.

అటవీశాఖ కళాశాల, రీసెర్చ్ సెంటర్‌తో పోటీపడుతున్న కరీంనగర్

ఈ సందర్భంగా అటవీశాఖ చీఫ్ కన్జర్వేటర్ ఎంజె అక్బర్ మాట్లాడుతూ మియావాకి పద్ధతిలో యాదాద్రి మోడల్ ఫారెస్ట్ ఏర్పాటు, హరితహారంలో నాటిన ప్రతిమొక్కను సంరక్షించేందుకు చేపట్టిన చర్యలతో గజ్వేల్‌లోని అటవీశాఖ కళాశాల, రీసెర్చ్‌సెంటర్‌తో కరీంనగర్ సిటిసి కేంద్రం పోటీపడుతోందని చెప్పారు. మొక్కల పెంపకంలో దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. మొక్కల పెంపకానికి అనువుగా లేనటువంటి నేలను సారవంతం చేసేందుకు తీసుకున్న శ్రద్ధాసక్తులు, పట్టుదలతో కరీంనగర్ కమిషనరేట్ పోలీసులు ఆశించినస్థాయికన్నా రెట్టింపుస్థాయిలో గుర్తింపును సాధించారని కొనియాడారు.

ప్రభుత్వాలు అందించే అన్ని ఆవార్డులకు అర్హులు పోలీస్ కమిషనర్

జనగాం, వరంగల్ అర్బన్ జిల్లాలకు చెందిన డిఎఫ్ఓ డాక్టర్ రామలింగం మాట్లాడుతూ ఓలోతట్టు ప్రాంతంలో ఇలాంటి ఘనత సాధించడం పర్యావరణ ప్రేమికులు, స్వతహాగా రైతుబిడ్డైన పోలీస్ కమిషనర్ విబి కమలాసన్‌రెడ్డితో మాత్రమే ఇది సాధ్యమైందన్నారు. నిలిచి ఉండే నీటిని ఎప్పటికప్పుడు తొలగించేందుకు చర్యలు తీసుకోవడం, శాస్త్రీయపద్ధతిలో మొక్కల పెంపకానికి తీసుకున్న శ్రద్ధను వర్ణించేందుకు ఎలాంటి పదాలైనా చాలవని పేర్కొన్నారు. చిట్టడవులకు నిలయంగా మార్చిన కరీంనగర్‌తో పోలీస్ కమిషనర్ రాష్ట్ర ప్రభుత్వం మొక్కల పెంపకం, వాటి సంరక్షకులకు అందించే అన్ని స్థాయిలకు ఆవార్డులకు అర్హులని చెప్పారు. ఒక పోలీస్ శిక్షణ కేంద్రం అటవీశాఖ అధికారులకు అధ్యయనకేంద్రంగా విలసిల్లేస్థాయికి చేరుకోవడం అసాధారమైందని పేర్కొన్నారు.

ఇంతటి స్థాయిలో గుర్తింపు లభిస్తుందని ఊహించలేదు

కరీంనగర్ పోలీస్ కమిషనర్ విబి కమలాసన్‌రెడ్డి మాట్లాడుతూ తక్కువ విస్తీర్ణంలో ఎక్కువమొక్కలనునాటి చిట్టడవులుగా తీర్చిదిద్దేందుకు జపాన్‌కు చెందిన వృక్షశాస్త్రవేత్త అకిరా మియావాకి పుస్తకాన్ని చదివిన తర్వాత నాలో వచ్చిన ప్రేరణతో ఈ చిట్టడవుల పెంపకానికి శ్రీకారం చుట్టామన్నారు. అటవీశాఖ అధికారులు మొక్కల పెంపకం, సంరక్షణకు తీసుకుంటున్న కొండంత చర్యల్లో మేముచేసింది గోరంత అయినా ఈ స్థాయిలో గుర్తింపు వస్తుందని ఊహించలేదని పేర్కొన్నారు. తాము చేసిన కృషిలో 75శాతం కీర్తి అటవీశాఖ అధికారులకు దక్కుతుందని తెలిపారు. అటవీశాఖ అధికారులు, వ్యవసాయశాఖ అధికారుల పరస్పర సహకారంతో తాము శ్రమించామని ఆ శ్రమకు ఇంతటిస్థాయిలో గుర్తింపు లభించడం నాతోటి బృందానికి కూడా దక్కుతుందని చెప్పారు. రసాయనిక ఎరువులతోపాటు, సేంద్రియ ఎరువుల వాడకం, డ్రిప్ ఇరిగేషన్ ద్వారా నిత్యం మొక్కలను నీరందిస్తూ మొక్కలను సంరక్షించామని తెలిపారు. ప్రతిరోజు 03వందలనుండి500 మొక్కలను ప్రణాళికబద్ధంగా నాటి సంరక్షణకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రూనింగ్ విధానంతో మొక్కలు ఆశించిన స్థాయిలో ఎదిగాయని పేర్కొన్నారు. సహజసిద్ధంగా లభించిన జమ్మివేపమొక్కలను సంరక్షించేందుకు ఆకర్షణీయంగా నిర్మాణాలను చేపట్టామని వివరించారు. మొక్కల ఎదుగుదలకు అవరోధంగా ఉండే కలుపుమొక్కలను శ్రమదానంతో తొలగిస్తూ సంరక్షణ చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ మహాత్కార్యాన్ని యజ్ఞంలా స్వీకరించి ముందుకుసాగామని వివరించారు. మొక్కల పెంపకానికి అన్నిస్థాయిలకు చెందిన పోలీసులను గ్రూపులుగా విభజించి బాధ్యతలు అప్పగించడం ద్వారా వారిలోపోటీతత్వం పెంపొంది మొక్కల సంరక్షణ చర్యలు తీసుకున్నారని చెప్పారు. మొక్కల పెంపకంకోసం నేలను సారవంతం చేసేందుకు తీసుకున్న చర్యలతోపాటు మొక్కల సంరక్షణకు చేపట్టిన బాధ్యతలను సిటిసి ఆవరణలోని అనువణువునా వివరించారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ డిఎఫ్ఓలు ప్రదీప్‌కుమా ర్(ములుగు-జయశంకర్ భూపాలపల్లిజిల్లా), అవర్ణసాయి(వరంగల్‌రూరల్), శివ ఆషీన్‌సింగ్ (తాడ్వాయి), రవి ప్రసాద్(పెద్దపల్లి-కరీంనగర్), బివి రావు (జగిత్యాల), గోపాలరావు (వెంకటాపురం)లతోపాటు అడిషనల్ డిసిపిలు ఎస్ శ్రీనివాస్(ఎల్అండ్ఓ), జి చంద్రమోహన్(పరిపాలన), వజ్రారెడ్డి(ఎఫ్‌డివో, మహదేవ్‌పూర్), వీణావాణి(ఎఫ్‌డివో, ఏటూరునాగారం), కరీంనగర్ ఇంఛార్జి ఫారెస్ట్ రేంజర్ చైతన్య ఆనంద్, ఎస్‌బిఐ ఇంద్రసేనారెడ్డి, ఇన్స్‌పెక్టర్ నాగేశ్వరరావు, ఆర్ఐలు కిరణ్‌కుమార్, మల్లేశం, జానీమియాలతోపాటుగా పలువురు అటవీశాఖ, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

మన యూనివర్సిటీల్లో విద్య నాణ్యతా ప్రమాణాలు ఎక్కడ..?

(క్యూయస్ ఏసియా/ప్రపంచ యూనివర్సిటీ ర్యాంకింగ్స్-2021 ఆధారంగా)

ప్రపంచవ్యాప్తంగా వివిధ విశ్వవిద్యాలయాల సమగ్ర విద్య నాణ్యతా ప్రమాణాలను విశ్లేషిస్తూ, ర్యాంకింగ్‌లతో జాబితాను 2014 నుంచి ప్రతియేటా విడుదల చేస్తున్న సంస్థగా 'క్యూయస్(క్వాక్వరెల్లీ సైమాండ్స్)'కు మంచి గుర్తింపు ఉన్నది. ప్రపంచ, ఏసియా మరియు దేశ స్థాయిల్లోని విశ్వవిద్యాలయాల ర్యాంకులను పటిష్ట విశ్లేషణాత్మక ప్రాతిపదికన రూపొందిస్తున్నది. యూనివర్సిటీ ర్యాంకింగులకు ప్రాతిపదికగా అకడమిక్ స్టాండింగ్, విద్యార్థుల ఉద్యోగాల సాధన, పరిశోధనల్లో నాణ్యత, వెబ్ ప్రజెన్స్, క్యాంపస్ ఇంటర్నేషనలైజేషన్, ఇంటర్నేషనల్ కొలాబరేషన్, పరిశోధనా పత్రాల సంఖ్య, అంతర్జాతీయ ఫ్యాకల్టీ, విద్యార్థుల ఆచార్యుల నిష్పత్తి, ఆచార్యుల సంఖ్య, వసతులు లాంటి 11 ముఖ్య పారామీటర్ల ఆధారంగా గుణాత్మక విశ్లేషణ చేస్తూ ర్యాంకింగులు ఇవ్వడం జరిగుతోందని నిర్వాహకులు వెల్లడిస్తున్నారు. ఆసియా ఖండంలోని 18 ప్రాంతాలకు చెందిన 650 విశ్వవిద్యాలయాల విద్యాప్రమాణాలను పోల్చుతూ ర్యాంకులు మరియు స్టార్స్ ఇవ్వడం జరుగుతుంది. ఉత్తమ నాణ్యతా ప్రమాణాలు గల 650 ఆసియా విశ్వవిద్యాలయాల జబితాలో చైనా సంస్థలు 124, ఇండియాలోని 107 యూనివర్సిటీలు, జపాన్‌లోని 105, కొరియాలోని 88, తైవాన్‌లోని 43, పాకిస్థాన్‌లోని 40, మలేషియాలోని 35 మరియు ఇండోనేషియాలోని 30 విశ్వవిద్యాలయాలు చోటు దక్కించుకున్నాయి. ఆసియాలోని అత్యుత్తమ 10 విశ్వవిద్యాలయంగా నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్‌కు 1వ ర్యాంకు, బీజింగ్ సింగువా యునివర్సిటీకి 2, యన్‌టియు సింగపూర్‌కు 3, హాంకాంగ్ యూనివర్సిటీకి 4, జెజియాంగ్ యూనివర్సిటీ చైనాకి 5, ఫుడాన్ యూనివర్సిటీ షాంగైకి 6, పెకింగ్ యూనివర్సిటీ బీజింగ్‌కు 7, హాంకాంగ్ యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీకి 8, మలయా యూనివర్సిటీ, మలేషియాకు 9 మరియు షాంగై జియో టోంగ్ యూనివర్సిటీకి 10 ర్యాంక్ లభించాయి. మె?దటి 10 అత్యుత్తమ విశ్వవిద్యాలయాల్లో భారత్‌కు చెందిన ఒక్క యూనివర్సిటీ కూడా చోటు దక్కించుకోక పోవడం విచారకరం.

అత్యుత్తమ నాణ్యతాప్రమాణాలు గల 650 ఆసియా ఖండ యూనివర్సిటీల్లో మె?దటి 250 ఉత్తమ యునివర్సిటీల్లో భారతీయ సంస్థలు 31, 251-600 మధ్య ర్యాంకులు పొందిన భారతీయ సంస్థల్లో 69 మరియు 601 తరువాతి స్థానాల్లో 9 భారత విశ్వవిద్యాలయాలు చోటు దక్కించుకున్నాయి. ఇండియాలోని ఉత్తమ ప్రమాణాలు గల మె?దటి 10 విశ్వవిద్యాలయాలు ప్రభుత్వ సంస్థలే ఉండడం విశేషం. ఆసియాలో ఉత్తమ 100 యూనివర్సిటీల్లో 8 భారతీయ సంస్థలు చోటు దక్కించుకున్నాయి. ఐఐటి ముంబాయ్‌కి 37వ ర్యాంకు, ఐఐటి ఢిల్లీకి 47, ఐఐటి మద్రాస్‌కు 50, ఐఐయస్‌సి బెంగళూరుకు 56, ఐఐటి ఖరఘ్‌పూర్‌కు 58, ఢిల్లీ విశ్వవిద్యాలయానికి 71, ఐఐటి కాన్పూర్‌కు 72, జెయన్‌యూ డిల్లీల 81 ర్యాంకులతో మె?దటి 100 ఉత్తమ సంస్థల జాబితాలో నిలిచాయి. ఐఐటి రూర్కీకి 103, ఐఐటి గౌహతీకి 117, హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీకి 142, జాదవ్‌పూర్ విశ్వవిద్యాలయానికి 147, కలకత్తా విశ్వవిద్యాలయం 154, ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ 155, పంజాబ్ యూనివర్సిటీకి 178, బెనారస్ హిందూ యూనివర్సిటీకి 180, ఐఐటి ఇండోర్‌కు 188, బిట్స్ పిలానీకి 194, అన్నా విశ్వవిద్యాలయానికి 196 మరియు అలగప్పా యూనివర్సిటీకి 199 ర్యాంకులతో మె?దటి 200 అత్యుత్తమ భారతీయ యూనివర్సిటీలు నిలిచాయి.

ప్రపంచ స్థాయిలో అత్యుత్తమ 100 విశ్వవిద్యాలయాల్లో ఒక్క భారతీయ యూనివర్సిటీ కూడా చోటు దక్కించుకోక పోవడం మన ఉన్నత విద్యాసంస్థల నిమ్న విద్యా ప్రమాణాలను తెలియజేస్తున్నది. అమెరికాలోని యంఐటికి 1వ ర్యాంకు, స్టాన్‌ఫర్డ్ యునివర్సిటీ అమెరికాకి 2, హార్వర్డ్ యూనివర్సిటీ యూయస్‌కు 3, కాలిఫోర్నియా యూనివర్సిటీ, యూయస్‌కి 4, స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీ, యూకెకి 5, స్విస్ ఫెడరల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ స్విట్జర్లాండ్‌కు 6, యూనివర్సిటీ ఆఫ్ కేంబ్రిడ్జ్, యూకెకి 7, ఇంపీరియల్ కాలేజ్ లండన్‌కు 8, యూనివర్సిటీ ఆఫ్ చికాగో, యూయస్‌కు 9 మరియు యునివర్సిటీ ఆఫ్ లండన్, యూకెకు 10 ర్యాంకు లభించాయి. ప్రపంచ అత్యుత్తమ 500 విశ్వవిద్యాలయాల్లో 8 భారతీయ యునివర్సిటీలు మాత్రమే ర్యాంకింగ్‌ల్లో ఉండడం మన ఉన్నత విద్యాసంస్థల డొల్లతనాన్ని బహిర్గత పరుస్తున్నాయి. ప్రపంచ ర్యాంకింగ్‌లలో ఐఐటి బాంబే 172, ఐఐయస్‌సి బెంగళూరు 185, ఐఐటి ఢిల్లీ 193, ఐఐటి మద్రాస్ 275, ఐఐటి ఖరగ్‌పూర్ 314, ఐఐటి కాన్పూర్ 350, ఐఐటి రూర్కీ 387, ఐఐటి గౌహతీ 470, ఢిల్లీ యునివర్సిటీ 501-550, ఐటి హైదరాబాదు 601-650, జాదవ్‌పూర్ యూనివర్సిటీ 651-700 ర్యాంకులు పొందాయి.

తెలుగు రాష్ట్రాలకు చెందిన సింబయాసిస్‌కు 301-350, ఉస్మానియా/ఆంధ్ర/శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాలకు 351-400, శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయానికి 451-500, గీతం యూనివర్సిటీకి 501-550, నాగార్జున/జేఎన్‌టియూ-అనంతపూర్/కియల్ విశ్వవిద్యాలయాలకు 551-600 మరియు ఇక్ఫాయ్ విశ్వవిద్యాలయానికి 601 పైన ర్యాంకులు లభించాయి.ఆంధ్రప్రదేశ్‌లోని ఐఐటి తిరుపతి, ఐఐయం విశాఖపట్నం, నన్నయ/యన్‌టిఆర్ హెల్త్/ద్రవిడ/రాయలసీమ/పద్మావతి మహిళవిక్రమ సింహపురి/యోగి వేమన లాంటి విశ్వవిద్యాలయాలు ఈ జాబితాకు బహుదూరంగా ఉన్నాయి. తెలంగాణలోని అంబేద్కర్ ఓపెన్/కాకతీయ/మహాత్మాగాంధీ/పాలమూరు/శాతవాహన/తెలంగాణ లాంటి విశ్వవిద్యాలయాలు నాణ్యతలో దిగువన ఉండడం విచారకరం. మన తెలుగు రాష్ట్రాల్లోని ఉన్నత విద్యాసంస్థల్లో సంవత్సరాలుగా ఉపకులపతులను నియమించక పోవడం, మౌళిక వసతుల/అధ్యాపకుల/నిధుల/పరిశోధనాలయాల కొరతతో పాటు ప్రభుత్వాల చిన్నచూపు లాంటి పలు సమస్యలతో విద్యా నాణ్యతలు దిగజారుతున్నాయి. యువ భారతమంతా విజ్ఞాన నైపుణ్య భారతంగా రూపాంతరం చెందడానికి విశ్వవిద్యాలయాలు బాధ్యత వహించాలి. ప్రభుత్వాలు విద్యారంగానికి, ముఖ్యంగా ఉన్నత విద్యకు పెద్ద పీట వేసి, జ్ఞానసంపన్న భారతాన్ని నిర్మించాలని కోరుకుందాం. విద్యను విస్మరిస్తే భవిష్యత్ తరాల భవితవ్యం చీకట్లోకి తోచినట్లే అని మరువరాదు. ఉత్తమ విద్యతో ఉన్నత సమాజాన్ని నిర్మించుటలో అందరం భాగస్వాములం అవుదాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

బహుమతి సాధించినందుకు సిఎస్‌తో అనిరా రాజేందర్ భేటీ

మత్స్యశాఖను అభినందించిన సిఎస్ సోమేశ్

హైదరాబాద్,నవంబర్28(ఆర్ఎన్ఎ): తెలంగాణలో కాళేశ్వరం వంటి భారీ నీటి పారుదల ప్రాజెక్టు చెరువులలో పెరిగిన నీటి లభ్యత వల్ల ఇన్‌లాండ్ ఫిషరీస్ అవకాశాలు ఎక్కువ ఉన్నాయని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ అన్నారు. మత్స్యశాఖ అధికారులు భవిష్యత్‌లో ఇదేఉత్సాహాన్ని కొనసాగిస్తూ మత్స్యశాఖ్ ద్వారా ప్రభుత్వ కార్యక్రమాలను మలు చేయాలని కోరారు. వరల్డ్ ఫిషరీస్‌డే సందర్భంగా కేంద్ర వత్స్యశాఖ నుంచి ఇన్‌లాండ్ క్యాటగిరీలో తెలంగాణ స్టేట్ ఫిషర్‌మెన్ కోఆపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్ లిమిటెడ్ ప్రథమ బహుమతి పొందినందుకు రాష్ట్ర మత్స్యశాఖను ఆయన అభినందించారు.

అవార్డు లభించిన సందర్భంగా మత్స్యశాఖ అధికారులు సీఎస్‌ను కలిశారు.ఇన్‌లాండ్ కేటగిరీలో ఫిషర్‌మెన్ కోఆపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్ లిమిటెడ్‌కు 5 లక్షల నగదు పురస్కారం, మెమెంటో , ప్రశంసా పత్రం లభించాయి. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధశాఖ కార్యదర్శి అనితారాజేంద తదితరులు పాల్గొన్నారు.

పూర్తి కావస్తున్న సింగరేణి సోలార్ ప్రాజెక్టులు

15 మెగావాట్ల సోలార్ ప్లాంట్‌కు స్విచాన్

హైదరాబాద్,నవంబర్28(ఆర్ఎన్ఎ): సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల్లో చేపట్టిన సోలార్ విద్యుత్ ప్లాంట్ల నిర్మాణాలను సీఎండీ ఎన్.శ్రీధర్ చొరవతో పూర్తిచేస్తూ దశల వారీగా గ్రిడ్‌కు అనుసంధానం చేస్తున్నారు. తాజాగా రామగుండం- 3 ఏరియాలో నిర్మిస్తున్న 50 మెగావాట్ల సోలార్ ప్లాంటులో 15 మెగావాట్ల విభాగం ప్లాంట్ నుంచి విద్యుత్ ఉత్పత్తిని శుక్రవారం ప్రారంభించారు. సింగరేణి డైరెక్టర్ డి.సత్యనారాయణరావు స్విచ్ ఆన్‌చేసి విద్యుత్‌ను 132 కేవీ సబ్ స్టేషన్‌కు అనుసంధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సింగరేణిలో మూడు దశల్లో మొత్తం 300 మెగావాట్ల సోలార్ ఎ÷-లాంటుల నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. రామగుండం 3 ఏరియాలో నిర్మిస్తున్న 50 మెగావాట్ల ఎ÷-లాంటులు పూర్తయితే సింగరేణికి ఏటా రూ.17 కోట్ల విద్యుత్ ఖర్చులు ఆదా కానున్నాయని వెల్లడించారు. ఈ ప్రాంతంలో గనుల అవసరాలు, కాలనీ అవసరాలకు యేటా 220 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ట్రాన్స్‌కో నుంచి కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. ఇక్కడ 50 మెగావాట్ల సోలార్ ఎ÷-లాంటులు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే 85 మిలియను యూనిట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి అవుతుందని, దీంతో రాష్ట్ర ట్రాన్స్ కో నుంచి విద్యుత్ కొనుగోలు చేయాల్సిన అవసరం ఉండదని తెలిపారు. ట్రాన్స్‌కో ద్వారా కొనుగోలు చేస్తున్న యూనిట్ విద్యుత్‌కు రూ.5.65 సంస్థ చెల్లిస్తుండగా, సింగరేణి ఉత్పత్తి చేస్తున్న యూనిట్ సోలార్ రూ. విద్యుత్‌కు 3.54 మాత్రమే ఖర్చు అవుతుందన్నారు.

దీంతో యేటా రూ. 17 కోట్లు ఆదా అవుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో రామగుండం -3 ఏరియా జీఎం కె.సూర్యనారాయణ, అడ్రియాల జీఎం ఎన్‌వీకే.శ్రీనివాసరావు, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం ఈడీ సంజయ్ కుమార్ సూర్, సోలార్ జీఎం డీవీఎస్ఎన్ రాజు, సోలార్ కన్‌స్టలెంట్ మురళీధరన్, ఎస్ఈ సీహెచ్.ప్రభాకర్, ట్రాన్స్ కో కరీంనగర్ ఎస్ఈ శ్రీనివాస్, బీహెచ్ఈఎల్. ప్రతినిధి సుభాష్ ధన్వాల్కర్, టీబీజీకేఎస్. జనరల్ సెక్రటరి మిర్యాల రాజిరెడ్డి, ఏరియా ఇంజినీర్ రామలింగం, రీజనల్ సోలార్ ఇంజినీర్‌శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

బిజెపిలో చేరనున్న కాంగ్రెస్ నేత గూడూరు?

హైదరాబాద్,నవంబర్28(ఆర్ఎన్ఎ): గ్రేటర్ ఎన్నికల్లో తెలంగాణ

నేటితో ముగియనున్న గ్రేటర్ ప్రచారం

ముమ్మర ప్రచారంలో పార్టీల నేతలు
ఎన్నికల అనంతరం కార్యక్రమాలపై వ్యూహాలు

హైదరాబాద్,నవంబరు 28(ఆర్ఎన్ఎ): గ్రేటర్ ఎన్నికలకు మంగళవారం పోలింగ్ జరగనున్న నేపథ్యంలో ఆదివారం సాయంత్రం 5 గంటల వరకు ప్రచారం పరిసమాప్తం కానుంది. ఆదివారం సాయంత్రం వరకు సమయం ఉండడంతో నగరంలో వివిధ డివిజన్లలో పార్టీలు ప్రచారన్నిముమ్మరం చేశాయి. గతంతో పోలిస్తే నోటిఫికేషన్ నుంచి పోలింగ్ వరకు 15 రోజుల సమయం మాత్రమే ఉంది. దీంతో అభ్యర్థుల కంటే ఎక్కువగా పార్టీల స్టార్ క్యాంపెయినర్లు ప్రచారం నిర్వహించారు. ఈ క్రమంలో మాటల తూటాలు పేలాయి. టీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్, టీడీపీలు ఎన్నికల బరిలో అభ్యర్థులు నిలిపాయి. పట్టు నిలుపుకునే దిశగా కొన్ని పార్టీలు.. పూర్వ వైభవం కోసం మరి కొన్ని పార్టీలు సర్వ శక్తులు ఒడ్డుతున్నాయి. ఎంఐఎం గతం కంటే ఎక్కువ సీట్లే తమ లక్ష్యం అని చెబుతోంది. నేడు, రేపు నగరంలో ప్రముఖ నాయకుల ప్రచారాలున్నాయి.

ప్రచారానికి శని, ఆదివారాలు కీలకం కావడంతో అభ్యర్థులు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఇంటింటి ప్రచారం చేస్తూ తమ గుర్తును మరవొద్దని చెబుతున్నారు. బ్యాలెట్ పత్రంలో తమ పార్టీ గుర్తు ఎక్కడుందో చూపే కరపత్రాలను పంపిణీ చేస్తున్నారు. పాటలు, కళా బృందాల ప్రదర్శనలతో ఆకట్టుకుంటున్నారు. మరోవైపు డివిజన్‌లో తటస్థ ఓటర్ల వివరాలు సేకరిస్తూ వారి మద్దతు సాధిస్తే సులువుగా విజయం సాధించవచ్చని భావిస్తున్నారు. ఇకపోతే పోలింగ్‌కు ఇక రోజుల వ్యవధి మాత్రమే ఉండటంతో తమ దెబ్బకొట్టే వారెవరో గుర్తించే పనిలో పార్టీలు పడ్డాయి. అధికారంలో ఉన్న టీఆర్ఎస్‌ను ఢీకొట్టాలంటే బలంగా ఉండాలని, వెళ్లాలనుకునేవారు ముందుగానే వెళ్లిపోవచ్చని విపక్షాలకు చెందిన నేతలు తమ దిగువస్థాయి నాయకులకు చెబుతున్నారు. అవసరమైతే, మళ్లీ కొత్తవారిని తయారుచేసుకుంటామని వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు.. టీఆర్ఎస్ సైతం, ఇతర పార్టీల నేతలకోసం తలుపులు తెరిచే ఉంచినట్లు సమాచారం.

ఎన్నికలు ముగిసిన తర్వాత పలు పార్టీల కార్పొరేటర్లు గులాబీ గూటికి చేరే అవకాశం లేకపోలేదని పరిశీలకుల అంచనా. ఇప్పటికైతే మాత్రం.. ఎవరు డబుల్ గేమ్ ఆడుతున్నారో, ఎవరు కోవర్టులో నేతలు గుర్తించలేకపోతున్నారు. అభ్యర్థుల గత చరిత్ర ఆధారంగా ఒక అంచనాకు వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇతర పార్టీల ఎమ్మెల్యేలు, నాయకులతో సన్నిహిత సంబంధాలు ఉండి తమ పార్టీలో కొనసాగుతున్న వారి జాబితాను కూడా కొన్ని పార్టీలు సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ప్రతిసారీ ఎన్నికల అనంతరం 'ఆకర్ష్'కు నష్టపోతున్న పార్టీలు, ఈసారి పకడ్బందీగా ప్రణాళికలు రచిస్తున్నాయని అంటున్నారు. అయితే.. విపక్షాలకే కాక, అధికార టీఆర్ఎస్‌లోనూ ఈ సమస్య ఉండటం గమనార్హం. మీతోనే ఉన్నామంటూ అనేక అభివృద్ధి కార్యక్రమాలు, సొంతపనులు చేయించుకుంటున్న టీఆర్ఎస్ నాయకులు కొంతమంది కలిసి ఓ గ్రూపుగా ఏర్పడినట్లు సమాచారం. మరికొంతమంది నేతలు విపక్షాల్లోని బడా నాయకులతో చనువుగా ఉండటం, గులాబీ అధినాయకత్వంలో గుబులు రేపుతోంది. తమది ఆ వర్గం.. తమది ఈ వర్గమంటూ కొందరు.. ఇలా వివిధ వర్గాలు టీఆర్ఎ?సలో ఉండటంతో, ఎవరిని నమ్మాలో తెలియని అనిశ్చిత స్థితి నెలకొందని పార్టీ నేతలు అంటున్నారు. పార్టీ అధిష్ఠానం సైతం ఈ విషయంలో ఆలోచనలో పడిందని తెలుస్తోంది.

హైదరాబాద్ ఎన్నికల్లో విద్వేష ప్రసంగాలతో ప్రచారం

బండి సంజయ్, ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్‌పై కేసు

హైదరాబాద్,నవంబర్28(ఆర్ఎన్ఎ): బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్, ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీపై పోలీసులు శనివారం కేసులు నమోదు చేశారు. గ్రేటర్ ప్రచారంలో భాగంగా వీరిద్దరూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినందుకు పోలీసులు సుమోటాగా కేసులు నమోదు చేశారు. ఐపీసీ 505 సెక్షన్ కింద ఎస్ఆర్ నగర్ పోలీసులు వీరిపై కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. బండి సంజయ్, అక్బరుద్దీన్ చేసిన వ్యాఖ్యలతో సామాజికంగా ఘర్షణలు చెలరేగే అవకాశాలున్నాయని ఎఫ్ఐఆర్‌లో పోలీసులు పేర్కొన్నారు. పాత బస్తీలో అక్రమంగా రోహింగ్యాలు నివసిస్తున్నారని, వారిపై సర్జికల్ స్ట్రైక్ చేస్తామని బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇక... ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ అక్రమ నిర్మాణాలపై మాట్లాడుతూ... హుస్సేన్ సాగర్‌ను ఆక్రమించి కట్టిన ఎన్టీఆర్, పీవీ సమాధులను కూల్చగలరా? అంటూ సవాల్ విసిరారు. దీనికి బండి సంజయ్ స్పందిస్తూ... పీవీ, ఎన్టీఆర్ ఘాట్లను కూలిస్తే... రెండు గంటల్లోగా దారుసలాంను కూల్చేస్తామని ఛాలెంజ్ విసిరారు. వీరిద్దరి వ్యాఖ్యలతో సామాజికంగా ఘర్షణలు చెలరేగే అవకాశాలున్నాయని, అందుకే కేసులు నమోదు చేశామని పోలీసులు పేర్కొన్నారు. ఇదిలావుంటే ఎన్నికల ప్రచారంలో విద్వేషపూరిత ప్రసంగాలు చేస్తూ రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించిన వారిపై చర్యలు తీసుకుంటామని రాచకొండ సీపీ మహేష్ భగవత్ హెచ్చరించారు. ఎన్నికల నియమావళి మేరకు ప్రచారం చేసుకోవచ్చునని, అయితే కొందరు నాయకులు వివాదాలు సృష్టిస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదన్నారు. అభ్యర్థులు, నేతల ప్రసంగాలు రికార్డు చేస్తున్నామని, సోషల్‌మీడియాలో విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ఉన్న పోస్టులనూ గుర్తిస్తున్నామని సీపీ చెప్పారు. సామాజిక మాధ్యమాల్లో ఉన్న 440 పోస్టులను తొలగించేందుకు ఆయా సంస్థలను కోరామని తెలిపారు. విద్వేషాలు రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తే 100కు గానీ 94906 17111 నెంబర్‌పై ఫిర్యాదు చేయాలన్నారు. రాచకొండ కమిషరేట్ పరిధిలో ఎన్నికల బందోబస్తు కోసం ఏడు ప్లయింగ్ స్క్వాడ్‌లు, ఆరు స్టాటిక్ సర్వైలైన్ టీమ్‌లను ఏర్పాటు చేసినట్లు వివరించారు. పోలింగ్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు, కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేసినట్లు సీపీ మహేశ్ భగవత్ తెలిపారు. ఎన్నికల సందర్భంగా రౌడీషీటర్లను బైండోవర్ చేశామని, ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు 6వేల మంది సిబ్బందిని ఎన్నికల విధుల్లో వినియోగిస్తున్నట్లు తెలిపారు.

ఎక్స్ అఫీషియో సభ్యులతో గట్టెక్కే యత్నం

టిఆర్ఎస్ గెలుపు ధీమా ఇదే అని సమాచారం
దీనిని ఎత్తేయాలని హైకోర్టులో మాజీ ఎమ్మెల్యే వ్యాజ్యం

హైదరాబాద్,నవంబరు 28(ఆర్ఎన్ఎ): గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ జీహెచ్ఎంసీ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికలకు సంబంధించి టిఆర్ఎస్ ధీమాగా ఉంది. ఎక్స్ అఫీషియో సభ్యుల బలంతో మేయర్ పీఠాన్ని దక్కించుకోవచ్చని చూస్తోంది. 150 సీట్లకు గాను 50 సీట్లు వచ్చినా నేరుగా అధికార టిఆర్ఎస్ గెల్చుకోవాలన్నది వ్యూహంగా కనిపిస్తోంది.

అయితే ఎక్స్-అఫిషియో ఓటింగ్‌ను అవకాశాన్ని సవాలు చేస్తూ హైకోర్టులో ప్రజాహిత వ్యాజ్యం దాఖలైంది. నిజామాబాద్ జిల్లా, బాల్కొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఇ.అనిల్‌కుమార్ ఈ పిటిషన్ దాఖలు చేశారు.

జీహెచ్ఎంసీలో 150 డివిజన్లు ఉండగా.. 52 మంది ఎక్స్-అఫిషియో సభ్యులు మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో ఓటు వేసేందుకు అనుమతిస్తున్నారని ఆయన తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇలా చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆక్షేపించారు. ప్రజాస్వామ్యంలో పార్లమెంటు, అసెంబ్లీ, స్థానిక సంస్థలకు ప్రజా ప్రతినిధులను ప్రజలు ఎన్నుకుంటారని, వారు ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి, కార్పొరేషన్లలో మేయర్, మున్సిపాలిటీల్లో చైర్‌పర్సన్‌ను ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. కానీ.. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో మాత్రం గెలుపొందిన కార్పొరేటర్లతోపాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నామినేటెడ్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోడానికి అనుమతిస్తున్నారన్నారు. ఎక్స్-అఫిషియో ఓటర్లకు అనుమతిస్తున్న జీహెచ్ఎంసీ చట్టం-1955లోని సెక్షన్ 90(1)ను న్యాయసమ్మతం కాదని ప్రకటిస్తూ.. కొట్టివేయాలని, ఈ వ్యాజ్యం విచారణలో ఉన్నంత కాలం సెక్షన్ 90(1)ను సస్పెండ్ చేయాలని కోరారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పురపాలకశాఖ, న్యాయశాఖల ముఖ్యకార్యదర్శులు, రాష్ట్ర ఎన్నికల కమిషన్, జీహెచ్ఎంసీ కమిషనర్‌లను ఈ వ్యాజ్యంలో ప్రతివాదులుగా చేర్చారు. అయితే దీనిపై హైకోర్టు తీర్పు వెలువరించాల్సి ఉంది. గత నిజామబాద్ మున్సిపల్ ఎన్నికల్లోనూ ఇదే జరిగిందన్న వాదనలు ఉన్నాయి.

హైదరాబాద్‌లో సామరస్యాన్ని దెబ్బతీయొద్దు

ధరణి ద్వారా రిజిస్ట్రేషన్లలో పారదర్శకత
ఇబ్బందులను త్వరలోనే అధిగమిస్తాం
రియల్ ఎస్టేట్ సమ్మిట్‌లో మంత్రి కెటిఆర్

హైదరాబాద్,నవంబర్28(ఆర్ఎన్ఎ): గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల ప్రచారంలో కొందరు నాయకులు ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని మంత్రి కేటీఆర్ ధ్వజమెత్తారు. హైదరాబాద్‌లో సామరస్యాన్ని దెబ్బతీయొద్దని పార్టీలను కోరారు. ఇలాంటి దుర్మార్గపు ఎజెండాలను ప్రజలు తిప్పికొట్టాలని విజ్ఞప్తి చేశారు. రియల్ ఎస్టేట్ 2020 సదస్సులో మంత్రి కేటీఆర్ మాట్లాడారు. నగరంలోని జేఆర్‌సీ కన్వెన్షన్ హాల్‌లో రియల్ ఎస్టేట్ సమ్మిట్ జరిగింది. హైదరాబాద్‌లో మళ్లీ అరాచకం రావాలా? ప్రజలు ఆలోచించాలన్నారు. రూ.67 వేల కోటతో టీఆర్ఎస్ అభివృద్ధి పనులు చేపట్టినట్లు కేటీఆర్ పేర్కొన్నారు. వ్యవసాయేతర రిజిస్ట్రేషన్లలో కొన్ని ఇబ్బందులు వాస్తవమేనని తెలిపారు. కొద్దిరోజుల్లోనే ఈ సమస్యను అధిగమిస్తామని పేర్కొన్నారు. అవసరమైతే మళ్లీ పాత పద్ధతిలోనే రిజిస్ట్రేషన్లు జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ధరణి ద్వారా రిజిస్ట్రేషన్లలో పారదర్శకత ఉందని చెప్పారు. డబ్బు ఖర్చు పెట్టడం మాత్రమే అభివృద్ధి కాదని వ్యాఖ్యానించారు. సంక్షేమ పథకాలు క్షేత్ర స్థాయికి చేరాలని కేటీఆర్ ఆకాంక్షించారు. రాష్ట్రంలోని ప్రతి ఇంచు భూమిని సర్వే చేసి డిజటలైజేషన్ చేస్తామని, ప్రజలపై భారం పడకుండా ఆస్తులను క్రమబద్ధీకరి స్తున్నట్లు రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా మంత్రి కేటీఆర్ హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో భూముల వివాదాలు క్రమంగా సమసిపోతాయన్నారు. పట్టణ, గ్రామీణ ఆస్తులను అన్‌లాక్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆస్తులను అన్‌లాక్ చేస్తే వేల కోట్ల రూపాయల ఆర్థిక కార్యకలాపాలకు మార్గం సుగమం అవుతదన్నారు. నిజాం హయాంలో 55 లక్షల ఎకరాల భూమి వారి వద్దే ఉండేదని ఆ భూమి క్రమంగా ప్రభుత్వ ఆధీనంలోకి వచ్చిందన్నారు. అసలు యజమానికి హక్కులు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. తద్వారా ప్రభుత్వానికి కూడా ఆస్తి పన్ను సమకూర నున్నట్లు తెలిపారు. హైదరాబాద్ ప్రశాంతంగా ఉంది. మతపరమైన ఘర్షణలు లేవన్నారు. సరైన అభివృద్ధి అజెండా లేకుండా ప్రతిపక్షాలు ముందుకెళ్తున్నాయన్నారు. వేర్పాటువాద అజెండాతో ప్రతిపక్షాలు రాజకీయాలు చేస్తున్నాయన్నారు. ప్రతిపక్షాలు చేపట్టే అభివృద్ధి పనుల గురించి చెప్పట్లేదన్నారు. విభజన రాజకీయాలను తిప్పికొట్టాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు.

కెసిఆర్ అవినీతి,కుటుంబ పాలనకు చరమగీతం పాడాలి

హైదరాబాద్ గెలుపుతోనే ఇది సాధ్యం
నగరంలో రోడ్డుషోలో పిలుపునిచ్చిన నడ్డా

హైదరాబాద్,నవంబర్28(ఆర్ఎన్ఎ): కెసిఆర్ అవినీతి, కుటుంబ పాలనకు చరమగీతం పాడాలంటే హైదరాబాద్ ఎన్నికల్లో బిజెపిని గెలిపించాలని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పలిపునిచ్చారు. నగరంలో రోడ్డు షో నిర్వహించిన సందర్భంగా జేపీ నడ్డా మాట్లాడుతూ.. హైదరాబాద్‌ను అభివృద్ధిలో మరింత ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. బల్దియా ఎన్నికల వేళ బీజేపీ నాయకులు విసృత్తంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఢిల్లీ నుంచి బీజేపీ అగ్ర నేతలు కూడా వచ్చి రాష్ట్రంలో పర్యటిస్తూ ఓటర్లను ఆకర్షిస్తున్నారు. అంతేగాకుండా కార్యకర్తల్లో ఉత్సాహం నింపుతున్నారు. ప్రచారంలో భాగంగా శుక్రవారం కొత్తపేటలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా రోడ్‌షో నిర్వహించారు. ఈ రోడ్‌షోలో కొత్తపేట నుంచి నాగోల్ వరకు ప్రచారం చేశారు. జోరు వర్షంలోనూ రోడ్ షో కొనసాగుతోంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి డివిజన్‌లో కమలం జెండా రెపరెపలాడుతుందని చెప్పారు. ప్రజల స్పందన చూస్తుంటే కేసీఆర్ పాలనకు ముగింపులా అనిపిస్తోందన్నారు. తెలంగాణను అప్పుల మయంగా మార్చాని విమర్శించారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కొత్త హామీలతో ప్రజలను మభ్య పెడుతున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణలో టీఆర్ఎస్ పని అయిపోయిందని, ప్రజలు గ్రేటర్ ఎన్నికల్లో టీఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెబుతారన్నారు. హైదరాబాద్‌ను అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతా మన్నారు. గల్లీ ఎన్నికలకు ఢిల్లీ నేతలు వస్తున్నారని కేటీఆర్ విమర్శిస్తున్నారని పార్టీని గెలిపించడం కోసం ఎక్కడికైనా వస్తానని అన్నారు. టీఆర్ఎస్ నేతల డ్రామాలు ఇకమీదట సాగవని జేపీ నడ్డా మండిపడ్డారు. టీఆర్ఎస్ పాలనకు ప్రజలు త్వరలోనే చరమగీతం పాడుతారని చెప్పారు. జీహెచ్ఎంసీ ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకుగాను బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా హైదరాబాద్ చేరుకున్నారు. ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్న నడ్డాకు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ,ఎమ్మెల్యే రాజాసింగ్, పెద్దిరెడ్డి, కన్నా లక్ష్మినారాయణ స్వాగతం పలికారు. నడ్డా బేగంపేట నుంచి నేరుగా కొత్తపేటకు చేరుకోనున్నారు. అక్కడ కొత్తపేట చౌరస్తా నుంచి నాగోల్ వరకు జరిగే రోడ్ షో లో నడ్డా పాల్గొన్నారు.

బీజేపీ జీహెచ్ఎంసీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం దేశం దృష్టిని ఆకర్షిస్తోంది. అతిరథ మహారథులందరినీ హైదరాబాద్‌లో దించుతోంది. గ్రేటర్‌పై పూర్తి ఫోకస్ పెట్టింది. గెలుపు కోసం సర్వశక్తులూ ఒడ్డుతోంది. ఒక కార్పొరేషన్ ఎన్నికకు బీజేపీ ఇంత ప్రాధాన్యతనివ్వడం, ఢిల్లీ నేతలందరూ సిటీలోని గల్లీలకు తరలిరావడం రాజకీయవర్గాల్లో ఆసక్తి రేకేత్తిస్తోంది. దుబ్బాక విజయం ఇచ్చిన ఊపు బీజేపీలో నయాజోష్ నింపింది. ఈసారి ఎలాగైనా బల్దియాపై కాషాయ జెండా ఎగురవేయాలని బీజేపీ భావిస్తోంది. అందుకనుగుణంగా తమ వ్యూహాలకు కూడా పదునుపెట్టింది. ప్రచారంపై దృష్టి పెడుతూ మరోవైపు ప్రధాన పార్టీలైన టీఆర్ఎస్, కాంగ్రెస్‌లోని అసంతృప్తి నేతలకు గాలం వేస్తోంది. ఈ క్రమంలో ఇప్పటికే ఇప్పటికే పలువురు టీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలను పార్టీలోకి చేర్చుకొని టికెట్ ఇచ్చింది.

సుప్రీంలో అర్నబ్ గోస్వామికి ఊరట

మరో నాలుగు వారాలు బెయిల్ పొడిగింపు

న్యూఢిల్లీ,నవంబర్28(ఆర్ఎన్ఎ): రిపబ్లిక్ టీవీ ఎడిటర్ ఇన్ చీఫ్ అర్నాబ్ గోస్వామి బెయిల్‌ను సుప్రీంకోర్టు పొడిగించింది. గోస్వామి తాత్కాలిక బెయిల్ ను శుక్రవారం మరో నాలుగు వారాలు పొడిగిస్తున్నట్టు జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ ఇందిరా బెనర్జీల ధర్మాసనం తెలిపింది. ఆర్కిటెక్ట్ నాయక్, ఆయన తల్లి ఆత్మహత్య చేసుకునే విధంగా ప్రేరేపించారనే ఆరోపణలతో నమోదైన కేసులో అరెస్టైన గోస్వామికి సుప్రీం ఈ నెల 11న తాత్కాలిక బెయిల్ ను మంజూరు చేసింది. ఈ సందర్భంగా జస్టిస్ చంద్రచూడ్ మాట్లాడుతూ, ఆత్మహత్య చేసుకునే విధంగా గోస్వామి ప్రేరేపించినట్టు చెప్పలేమని అన్నారు. గోస్వామిపై ఉన్న ఆరోపణలను మహారాష్ట్ర పోలీసులు నిరూపించలేక పోయారని చెప్పారు. ఎఫ్ఐఆర్, ఆత్మహత్యకు ప్రేరేపించిన నేరానికి ఉండవలసిన అంశాల మధ్య సంబంధం లేదని న్యాయమూర్తి అన్నారు. అంతేకాదు.. తన అధికారాన్ని ఉపయోగించడంలో బాంబే హైకోర్టు కూడా విఫలమైందని అన్నారు. ఏ వ్యక్తికైనా సరే ఒక్కరోజు వ్యక్తిగత స్వేచ్ఛను పోగొట్టడం కూడా తీవ్రమైన విషయమేనని చెప్పారు. క్రిమినల్ చట్టాలు ప్రజలను వేధించే సాధనంగా మారకూడదన్నారు.

శబరిమల ఆలయంలో కరోనా కలకలం

39 మందికి కరోనా నిర్ధారణ అయినట్లు వెల్లడి

తిరువనంతపురం,నవంబర్28(ఆర్ఎన్ఎ): కేరళలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శబరిమలలో 39మంది ఆలయసిబ్బంది, యాత్రికులకు కరోనా సోకింది. ట్రావెన్‌కోర్ దేవస్థాన బోర్డు (టీడీబీ) తెలిపిన వివరాల ప్రకారం.. వార్షిక పూజల కోసం నవంబరు 16 నుంచి శబరిమలకు పరిమిత సంఖ్యలో భక్తులను అనుమతిస్తున్నారు. ఈ నేపథ్యంలో 27మంది ఆలయ సిబ్బంది సహా 39 మందికి కరోనా నిర్ధరణ అయినట్లు వారు తెలిపారు. కొవిడ్ మార్గదర్శకాలను పాటిస్తూ ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నామన్నారు. అందులో భాగంగా పరీక్షలు చేయించామని వారు వెల్లడించారు. సన్నిధానం, పంబ, నీలక్కల్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పాయింట్లలో మొత్తం 39 కేసులు నమోదైనట్లు వారు తెలిపారు. కరోనా మహమ్మారి విజృంభిస్తున్న నేపథ్యంలో యాత్రికులు వచ్చే ప్రాంతాలైన తిరువనంతపురం, తిరువళ్ల, చెంగనూర్, కొట్టాయం రైల్వేస్టేషన్లు, బస్టాండ్లలో యాంటిజెన్ పరీక్షల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కేరళ ఆరోగ్యశాఖ వెల్లడించింది. కరోనా నిబంధనల ప్రకారం పది నుంచి అరవై ఏళ్ల వయసున్న వారినే ఆలయంలోనికి అనుమతిస్తున్నామని తెలిపారు. స్పెషలిస్టులతో కూడిన వైద్య బృందాలను ఆలయంలో విధులు నిర్వర్తించేందుకు ఏర్పాటు చేశామని టీడీబీ అధికారులు తెలిపారు. ప్రతి ఏటా డిసెంబరు 26న మండలపూజ నిర్వహిస్తారు. జనవరి 14న మకరవిళక్కు నిర్వహించిన తర్వాత జనవరి 20న ఆలయాన్ని మూసేస్తారు. ఏటా ఈ కార్యక్రమాలకు భక్తులు లక్షల్లో హాజరై అయ్యప్ప దర్శనానికి పోటెత్తేవారు. కరోనా నేపథ్యంలో రోజుకు 1000 మంది, వారాంతాల్లో 2000 మంది భక్తులను మాత్రమే అనుమతిస్తున్నారు. కరోనా మొదలైన తర్వాత వార్షిక పూజల కోసం మొదటిసారి ఆలయాన్ని తెరిచారు.

బంగ్లాకు భారత్ కరోనా వ్యాక్సిన్

ఒప్పందం మేరకు 3కోట్ల డోసుల పంపిణీ

న్యూఢిల్లీ,నవంబర్28(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్ వ్యాక్సిన్ కోసం బంగ్లాదేశ్ భారతదేశంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఇందులో భాగంగా 3 కోట్ల వ్యాక్సిన్ డోసులను బంగ్లాదేశ్‌కు పంపించనుంది. ఇండియా, బంగ్లాదేశ్‌తోపాటు సీరమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా, బెక్సింకో ఫార్మాసూటికల్స్ కూడా ఈ డీల్‌లో ఉన్నాయి. బ్రిటన్‌కు చెందిన ఆస్ట్రాజెనెకా అభివృద్ధి చేసిన కరోనా వైరస్ వ్యాక్సిన్‌ను సీరమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా బంగ్లాదేశ్‌కు సరఫరా చేయనుంది. ఈ తాజా డీల్ ద్వారా బంగ్లాదేశ్‌తో భారత్ సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని బంగ్లాదేశ్‌లో ఇండియా హై కమిషనర్ విక్రమ్ దొరైస్వామి ట్వీట్ చేశారు. బంగ్లాదేశ్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ, సీరమ్ ఇన్‌స్టిట్యూట్ మధ్య కుదిరిన డీల్‌లో భాగంగా వ్యాక్సిన్ ఎప్పుడు సిద్ధమైతే అప్పుడు 3 కోట్ల డోసులు అందించాల్సి ఉంటుంది. బంగ్లాదేశ్‌కు చెందిన బెక్సింకో ఫార్మాసూటికల్స్ రోజుకు 50 లక్షల చొప్పున డోసులను సీరమ్ నుంచి కొనుగోలు చేయనుంది.

బంగాళాఖాతంలో మరో రెండు తుఫాన్లు

వెల్లడించిన వాతావరణ శాఖ

అమరావతి,నవంబర్28(ఆర్ఎన్ఎ): నివర్ తుపాను తీవ్రత పూర్తిగా తగ్గకముందే.. మరో మూడు తుపాన్లు రానున్నాయనే వార్త అధికారులను ఆందోళనకు గురిచేస్తోంది. ఆదివారం బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. తీవ్ర వాయుగుండం తుపానుగా మారే అవకాశం ఉందని హెచ్చరించింది. డిసెంబర్ మాసంలో మరో రెండు తుపాన్లు వచ్చే అవకాశం ఉందని వివరించింది. డిసెంబర్ రెండో తేదీన ఏర్పడే బురేవి తుపాన్ తీవ్ర ప్రభావం చూపనుందని, ఉత్తర తమిళనాడు, దక్షిణ ఆంధ్రా, రాయలసీమపై ఎక్కువ ప్రభావం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. డిసెంబర్ అయిదవ తేదీన మధ్య బంగాళాఖాతంలో ఏర్పడే అల్పపీడనం టకేటి తుపానుగా మారే ఛాన్సు ఉందని చెబుతోంది. నివర్ తుపాన్ తీవ్రత క్రమంగా తగ్గుతున్నప్పటికీ అది ఎక్కువ నష్టాన్ని మిగిల్చింది. ఈ తుపాను వాయుగుండం నుంచి అల్పపీడనంగా మారి కోస్తాంధ్రపై ఆవరించి ఉంది. దీని ప్రభావంతో 24 గంటలలో కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాలలో మోస్తరు నుంచి విస్తారంగా వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది.

భాగ్యనగర వాసులకు మరో ఎకోపార్క్

అందుబాటులోకి వచ్చిన కొండగొర్రె వనం

హైదరాబాద్,నవంబర్28(ఆర్ఎన్ఎ): భాగ్యనగర వాసులకు శివార్లలో మరొక అర్బన్ ఫారెస్ట్ పార్క్ అందుబాటులోకి వచ్చింది. కరీంనగర్ హైవే పై శామీర్ పేట్ ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో లాల్‌గడి మలక్‌పేట్‌లో ఫారెస్ట్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ అర్బన్ ఫారెస్ట్ పార్క్‌ను అభివృద్ధి చేసింది. ఈ అటవీ ప్రాంతం కొండ గొర్రెకి ప్రసిద్ధి కావటంతో అర్బన్ పార్క్‌కి కొండ గొర్రె వైల్డర్ నెస్ పార్క్‌గా పేరు పెట్టాలని నిర్ణయించారు. ఇక్కడ అభివృద్ధి చేసిన ఐదు కిలోమీటర్ల వాకింగ్ ట్రాక్, 25 కిలో మీటర్ల సైక్లింగ్ ట్రాక్ ను అటవీ అభివృద్ధి సంస్థ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ పీ. రఫువీర్ ప్రారంభించారు. లాల్‌గడి మలక్‌పేట్‌లో అటవీ ప్రాంతం 2, 635 ఎకరాల్లో విస్తరించి ఉంది, దీనిలో కొద్ది ప్రాంతంలో అర్బన్ ఫారెస్ట్ పార్కును అభివృద్ధి చేసి, మిగతా అటవీ ప్రాంతానికి మొత్తం ఫెన్సింగ్ వేయటంతో పాటు, పునరుద్ధరణ పనులు చేపట్టారు. కొంత మేర క్షీణించిన అటవీ ప్రాంత పునరుద్ధరణ కోసం దశల వారీగా ఇప్పటికే పదివేల మొక్కలను నాటి సంరక్షిస్తున్నట్లు రఫువీర్ తెలిపారు. హైదరాబాద్‌తో పాటు, ఔటర్ సమీపంలో కాలనీల వాసులకు పర్యావరణహితంగా ఉంటే ఈ అర్బన్ ఫారెస్ట్ పార్కును పూర్తి హంగులతో అందుబాటులోకి తెస్తున్నామని అన్నారు.

ఓపెన్ జిమ్ ఏర్పాటుకు మున్సిపల్ చైర్ పర్సన్‌కు విజ్ఞప్తి

రాజన్న సిరిసిల్లా, నవంబర్ 28 (నేటినిజం ప్రతినిధి):వేములవాడ మున్సిపల్ విలీనం అయిన శాత్రాజ పల్లి 1 వార్డు లోని పాఠశాల ప్రాంగణంలో ఓపెన్ జిమ్ ను ఏర్పాటు చేయాలని ఆ వార్డు కౌన్సిలర్ సంగ హనుమవ్వ స్వామి యాదవ్ శనివారం మున్సిపల్ చైర్పర్సన్ శ్రీమతి రామతీర్థం మాధవి,కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు .ఓపెన్ జిమ్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని సంగ హనుమవ్వ కోరారు

ఇసుక అక్రమ రవాణాను కట్టడి చేశాం

-సెబ్ కమిషనర్ వినీత్ బ్రిజ్ లాల్

విజయవాడ,నవంబర్28(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో ఇసుక, మద్యం అక్రమ రవాణాను పూర్తిగా కట్టడి చేశామని సెబ్ (ఎస్ఈబీ) కమిషనర్ వినీత్ బ్రిజ్ లాల్ అన్నారు. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరోకి రాష్ట్ర ప్రభుత్వం అదనపు బాధ్యతలు అప్పగించిందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'సెబ్ పరిధ

'నివర్' బీభత్సం

కుంభవృష్టితో తమిళనాడు, పుదుచ్చేరి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా నివర్ తుఫాను బీభత్సం
కర్ణాటకకు పొంచి ఉన్న నివర్ తుఫాను ముప్పు
దక్షిణ కర్ణాటక అంతర్ జిల్లాల్లో తీవ్ర ప్రభావం
మరో రెండ్రోజులు ఏపీలో భారీ వర్షాలు
నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాల్లో తీవ్ర నష్టం
ఏరులైపారుతున్న నదులు, వాగులు, చెరువులు
కదిరి రైతును నిండాముంచిన నివర్ తుపాన్..
భారీ వర్షాలకు జిల్లాల్లో పలు చెరువులకు గండ్లు
కావలిలో నేలకొరిగిన భారీ వక్షాలు, విద్యుత్ స్తంభాలు
తెలుగు రాష్ట్రాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు

అమరావతి,నవంబర్28(ఆర్ఎన్ఎ): తమిళనాడు, పుదచ్చేరితోపాటు ఏపీలోని పలు ప్రాంతాలపై నివర్ తుపాను తీవ్ర ప్రభావం చూపుతోంది. తమిళనాడు, పుదుచ్చేరి మధ్య తీరం దాటగా.. గాలుల ప్రభావం కనిపించింది. పాండిచ్చేరికి వాయువ్యంగా పయనించి బలహీన పడే సూచనలు కనిపిస్తున్నాయి.. దీని ప్రభావంతో వచ్చే 24 గంటల్లో ఏపీ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ అధికారులు తెలిపారు. కుంభవష్టితో తమిళనాడు, పుదుచ్చేరి అతలాకుతలమైంది. ఒకవైపు ఎడతెరిపిలేని వర్షాలు, మరోవైపు చలిగాలులతో జనం వణికిపోతున్నారు. చెన్నైలోని అనేక ప్రాంతాలు నీట మునిగాయి. భీకర తుపాను గాలుల దాటికి భారీ వక్షాలు నెలకొరిగాయి. 50 ఎన్డీఆర్ఎఫ్ బందాలు సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయి. కొన్నిచోట్ల రైళ్ల రాకపోకలు నిలిపివేశారు. తమిళనాడులోని పలు జిల్లాలకు ప్రభుత్వం సెలవులు ప్రకటించింది. చెన్నై విమానాశ్రయంలో 26 విమాన సర్వీసులు రద్దు చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారు.. పునరావాస కేంద్రాల్లో బాధితులను ముఖ్యమంత్రి పళనిస్వామి పరామర్శించారు. నివర్ తుపాను తమిళనాడులో తీరం దాటినప్పటికీ దాని ప్రభావం ఆంధ్రప్రదేశ్ లో కూడా అత్యధికంగా కనిపించింది. చలిగాలుల తీవ్రత ఎక్కువగా కనిపిస్తోంది. పలు జిల్లాల్లో ఎడతెరిపిలేని వర్షాలతో పల్లపు ప్రాంతాల్లో వరద నీరు చేరింది. చిత్తూరు, నెల్లూరు, కడప జిల్లాల్లో కుండపోత వర్షాలు కురిసాయి. ప్రకాశం, గుంటూరు, కష్ణా, ఉభయ గోదావరి జిల్లాల్లో కూడా భారీ వర్షపాతం నమోదయ్యింది. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. వేల ఎకరాల్లో పంట పొలాలు నీట మునిగాయి. వరి, ప్రత్తి, వేరు శనగ పంటలు ఎక్కువ నష్టపోయాయి. రవాణా వ్యవస్థకు తీవ్ర నష్టం వాటిల్లింది.

జాతీయ రహదారి మీద కూడా వరద నీరు చేరింది. నెల్లూరుచ్చెన్నై మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. తిరుమల ఆలయ ప్రాంగణంలోకి కూడా వరద నీరు చేరింది. ఘాట్ రోడ్లో పలు చోట్ల రాళ్లు పడ్డాయి. మరోవైపు సముద్రం అల్లకల్లోలంగా మారింది. ప్రభుత్వ సహాయక చర్యలు ప్రారంభించింది. వర్షాల ప్రభావం తగ్గిన తర్వాత పంట నష్టం అంచనా వేస్తామని చెబుతోంది. తుపాను తీరం దాటిన తర్వాత ఏపీ లో ఎక్కువ ప్రభావం కనిపించింది. నివర్ శుక్రవారం ఉదయానికి దాదాపుగా బలహీనపడి అల్పపీడనంగా మారిందని వాతావరణ శాఖ ప్రకటించింది. అయితే, చిత్తూరు, కడప, నెల్లూరు జిల్లాల్లో గంటకు 557÷-ఖ5కి లోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తూ భారీ వర్షపాతం నమోదుకావడంతో తీరని నష్టం జరిగింది. ఏపీలోని 293 మండలాల్లో గురువారం 10 మిల్లీమీటర్ల కంటే అధిక వర్షపాతం నమోదైంది. వీటిలో చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లోని అన్ని మండలాలూ ఉన్నాయి. కడప జిల్లా రైల్వేకోడూరులో అత్యధికంగా 280, నెల్లూరు జిల్లా కోట మండలంలో 247, వెంకటగిరిలో 235, బాలాయపల్లిలో 230, దక్కిలిలో 214 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. తుపాను కారణంగా చిత్తూరు జిల్లా అంతటా ఇటీవల ఎన్నడూ లేనంత స్థాయిలో భారీ వర్షపాతం

నమోదయ్యింది. దాంతో తిరుమల ఆలయ ప్రాంగణం కూడా వరదమయం అయ్యింది. పావనినాశనం, ఘాట్‌రోడ్లతోపాటు, తిరుమలలోని పలు ప్రదేశాల్లో భారీ వక్షాలు నేలకూలాయి.

బాలాజీనగర్‌లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఎడతెరపిలేని వర్షం, ఈదురుగాలులతో తిరుపతిలో జనజీవనం స్తంభించింది. చెట్లు రోడ్డుపై పడడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. కపిలతీర్థం ప్రాంతంలో కొండల నుంచి భారీగా నీరు జారుతున్న దశ్యం నమోదయ్యింది.రేణిగుంట సమీపంలో వాగులో ముగ్గురు రైతులు చిక్కుకోగా వారిలో ఇద్దరిని సహాయ బందాలు కాపాడగలిగాయి. ప్రసాద్ అనే రైతు మాత్రం గల్లంతయ్యారు. తిరుపతి నగరంలో కూడా పలు పల్లపు ప్రాంతాలు నీటితో నిండిపోయాయి. చిత్తూరు జిల్లాలో నదులు, వాగులు ఉధతంగా ప్రవహిస్తున్నాయి. రిజర్వాయర్లు, చెరువులూ దాదాపుగా నిండిపోయాయి. పలుచోట్ల భారీ వక్షాలు, విద్యుత్ స్తంభాలు కూలిపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. దాదాపు 600 కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. 30 ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. భారీ వర్షాలతో కడప గోకుల్ సెంటర్ లో జలమయమయ్యింది. మోకాలి లోతులో నీరు ప్రవహిస్తోంది. లోతట్టు ప్రాంతాలతో పాటు బుగ్గ వంక పరీవాహక ప్రాంతంలో పూర్తిగా జలమయమయ్యాయి. ఆయా ప్రాంతాల్లోని ప్రజలను పోలీసు అధికారులు, సిబ్బంది పునరావాస కేంద్రాలకు తరలించారు. పునరావాస కేంద్రంలో తలదాచుకున్నవారికి దాతల సహకారంతో అల్పాహారం అందించారు. రైల్వేకోడూరు పట్టణంలోని లోతట్టు కాలనీలు నీట మునిగి చెరువులను తలపించాయి. 300 మందిని పునరావాస కేంద్రాలకు తరలించారు. పుల్లంగేరు నదిలో వరద ఉధతికి చక్రామలమడుగు, పొలిచెరువులు ఉప్పొంగి ప్రవహించాయి. దీంతో కడపజ్జిరుపతి జాతీయ రహదారి నీటమునిగింది. రాయచోటి మీదుగా ట్రాఫిక్‌ను మళ్లించారు. సుండుపల్లెలోని పింఛా ప్రాజెక్టు, కడప శివారు బుగ్గవంక ప్రాజెక్టు నిండడంతో గేట్లు ఎత్తి నీటిని వదులుతున్నారు. నెల్లూరు జిల్లాలో బుధవారం అర్ధరాత్రి నుంచి శుక్రవారం ఉదయం వరకు కుండపోత వర్షం కొనసాగుతోంది. పలు కాలనీలు నీట మునిగాయి. జిల్లావ్యాప్తంగా 115 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి, వాటిలోకి 3,363 మందికి తరలించారు. ఈదురు గాలులకు పలు చోట్ల భారీ వక్షాలు నేలకొరిగాయి. నెల్లూరు, గూడూరు, నాయుడుపేట డివిజన్లలో వాగులు ఉధతంగా ప్రవహించడంతో అనేక గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. గూడూరులో పంబలేరు వాగు జాతీయ రహదారిపై ప్రవహించడంతో ఆ మార్గంలో ద్విచక్ర వాహనాలు, కార్లను పోలీసులు అనుమతించలేదు. లింగసముద్రం వద్ద రాపూరుఖ్ఖెంకటగిరి మధ్య వాగు ఉధతంగా ప్రవహించడంతో జాతీయ రహదారిపై వంతెన కుప్పకూలింది. నెల్లూరు నగరంలో చెట్టు కూలి విద్యుత్ తీగలపై పడింది. ఆ తీగలు తగిలి ఓ వ్యక్తి మతి చెందాడు. సముద్రంలో చేపల వేటకు వెళ్లి చిక్కుకున్న 29 మంది మత్స్యకారులు గురువారం క్షేమంగా ఇళ్లకు చేరుకున్నారు. సోమశిల ప్రాజెక్టు నిండిపోగా సముద్రంలోకి నీటిని వదిలేస్తున్నారు. పెన్నా నదిలో కూడా వరద ప్రవాహం పెరిగింది. గూడూరు పట్టణ పరిధిలోని అదిశంకర కళాశాల వద్ద జాతీయ రహదారిపై వాగులు పొంగి రోడ్డుపై ఉదతం గా నీరు ప్రవహిస్తూ ఉండటంతో చెన్నై నెల్లూరు వాహనాలు రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, పంబేలేరు వాగు చల్ల కాలువలు కూడా పొంగుతున్న నేపథ్యంలో పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి, గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్ రావు, గూడూరు డిఎస్పీ రాజగోపాల్ రెడ్డి,సబ్ కలెక్టర్ గోపాలకష్ణ గూడూరు నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో పర్యటించి ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు, గూడూరు ఎమ్మెల్యే ఏకంగా అధికారులు తో కలిసి రోడ్లపై

కూలిన చెట్లను తొలగించే కార్యక్రమాలు చేపట్టారు, ఎడతెరిపిలేని వర్షాల కారణంగా గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. సింగరాయకొండలో 15 సెంటిమీటర్ల వర్షపాతం నమోదయ్యింది. దాంతో వేల ఎకరాల్లో పొలాలు జలమయ్యమయ్యాయి. గుంటూరు పశ్చిమ ప్రాంతంలోనూ, కష్ణా, గోదావరి జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో వరద ప్రభావం కనిపిస్తోంది.భారీ వర్షాలతో అన్నవరం సత్యదేవుని తెప్పోత్సవం వాయిదా వేశారు. ఉప్పాడలో అలలు రోడ్డుపైకి ఎగసిపడుతున్నాయి. సూరాడపేటలో వెంకటేశ్వరస్వామి ఆలయం పూర్తిగా సముద్రంలో కలిసిపోయింది. తుఫాను ముప్పుతో కాకినాడ పోర్టు నుంచి బియ్యం ఎగుమతులు నిలిచిపోయాయి. సముద్రంలో ఇప్పటికే మూడు నౌకలు బియ్యం లోడింగ్ కోసం సిద్ధంగా ఉండగా, వాటి వద్దకు బియ్యం లోడుతో వెళ్లే 89 బార్జిలు పోర్టులో ఆగిపోయాయి.

హైదరాబాద్‌కు సాయంపై ప్రధానితో ప్రకటన చేయించాలి

గ్రేటర్ పరిధిలో లేని అంశాలపై ప్రచారం చేస్తారా బిజెపి ప్రచార తీరుపై మండిపడ్డ కర్నె

హైదరాబాద్,నవంబర్28(ఆర్ఎన్ఎ): హైదరాబాద్‌కు వరదలొస్తే ప్రధాని పైసా సాయం చేయలేదని,కనీసం ప్రకటన కూడా బిజెపి నేతలు చేయించలేదని ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ విమర్శించారు. బిజెపి తన ఎన్నికల మేనిఫెస్టోల పెట్టినట్లుగా ప్రధానితో వరద బాధితులకు రూ.25 వేలు సాయం చేస్తామని ప్రకటన ఇప్పించాలన్నారు. ఎల్బీ స్టేడియంలో కెసిఆర్ సభ ఏర్పాట్లను పరిశీలించిన ఆయన మాట్లాడుతూ ఆచరణ సాధ్యం కాని, ఆమోదయోగ్యం కాని ప్రకటనలు చేస్తూ బిజెపి నేతలు ప్రజలను మభ్యపెడ ుతున్నారని అన్నారు. బిజెపి నేతలు ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని, వీటిని సహించేది లేదన్నారు.

బీజేపీ మేనిఫెస్టోలో జీహెచ్ఎంసీకి సంబంధించిన అంశాలే లేవని, దీనికి ఏం సమాధానంచెబుతారని అన్నారు. కేవలం మూడు, నాలుగు అంశాలను మేనిఫెస్టోలో చేర్చి, హైదరాబాద్‌కు సంబంధం లేని అంశాలపై మాట్లాడుతున్నారన్నారు. ఓట్లకోసం బీజేపీ నేతలు కక్కుర్తి పడుతున్నారని ప్రజలు కూడా వారి నైజాన్ని గమనిస్తున్నారని అన్నారు. బీజేపీ నేతలు బాధ్యత, అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఎల్ఆర్ఎస్, పోలీస్, విద్యా సంస్థలు రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో ఉంటాయన్నారు. ఎల్ఆర్ఎస్ జీహెచ్ఎంసీ పరిధిలో ఉంటుందా.. దానిని బీజేపీ వాళ్ళు ఎలా రద్దు చేస్తారన్నారు. ప్రజలను మభ్య పెట్టేందుకు బీజేపీ నేతలు ప్రయత్నాలు చేస్తున్నారని..ప్రధాని మోడీ భారత్ బయోటెక్ కు వస్తున్నారంటే ..ఇప్పటికైనా హైదరాబద్ ఫార్మా హబ్ అని ఒప్పుకుంటారా అన్నారు. బండ్లు, ఆటోలకు చలాన్ తీసేస్తరట.. ఎట్లా తీసేస్తారన్నారు. పేదలకు వంద యూనిట్స్ కు ఫ్రీ కరెంట్ జీహెచ్ఎంసీ పరిధిలో ఉందా అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పటికే చేసిన, చేస్తున్న పనులనే భవిష్యత్‌లో చేస్తామని బీజేపీ వాగ్దానాలు చేస్తున్నదని విమర్శించారు. ఎల్బీ స్టేడియంలో సీఎం కేసీఆర్ బహిరంగ సభ జరుగుతుందని సాయంత్రం 4 గంటల లోపు గ్రేటర్ హైదరాబాద్‌లోని టీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, ప్రజలు ఎల్బీ స్టేడియానికి చేరుకోవాలని సూచించారు. ఉచితంగా ట్యాబ్ లు ఇవ్వటం, ప్రైవేటు స్కూల్స్ ఫీజులు నియంత్రణ జీహెచ్ఎంసీ చేతుల్లో ఉంటుందా అని ప్రశ్నించారు. మూసీ రివర్ ప్రక్షాళన ఒక్క రోజులో క్లీన్ అయ్యేది కాదని.. ఇది కూడా జీహెచ్ఎంసీ పరిధిలో ఉంటుందా అన్నారు.

కచ్చితంగా ఆ హెల్మెట్లే కొనాలి!

న్యూఢిల్లీ, నవంబర్: బియూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) సర్టిఫైడ్ చేసిన హెల్మెట్లనే వాహనదారులు కొనుగోలు చేయాలని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర రోడ్డు రవాణా, హైవేల మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలను నాణ్యత లేని హెల్మెట్ల వాడకాన్ని నిరోధిస్తుందని, మంచి నాణ్యత కలిగిన హెల్మెట్లు వాహనదారులను ప్రమాదం నుంచి రక్షిస్తాయని సదరు మంత్రిత్వ శాఖ చెప్పింది. దేశ వాతావరణ పరిస్థితులకు తగిన హెల్మెట్ల వాడకానికి సంబంధించి సుప్రీంకోర్టు కమిటీ ఇచ్చిన ఆదేశాలను అమలు చేయడానికి మరో కమిటీని ప్రభుత్వం నియమించింది. ఇందులో బీఐఎస్, ఎయిమ్స్‌లాంటి సంస్థల నుంచి నిపుణులు ఉన్నారు. ఈ కమిటీ తేలికైన హెల్మెట్లు వాడాలని సిఫారసు చేసింది. బీఐఎస్ సర్టిఫైడ్ హెల్మెట్లను తప్పనిసరి చేయడాన్ని ఇంటర్నేషనల్ రోడ్ ఫెడరేషన్ స్వాగతించింది. ఒకసారి ఈ నోటిఫికేషన్ అమల్లోకి వచ్చిన తర్వాత బీఐఎస్ సర్టిఫైడ్ లేని హెల్మెట్ల వాడకం నేరమవుతుంది అని ఈ ఫెడరేషన్ అధ్యక్షుడు కేకే కపిల అన్నారు.

హైదరాబాద్ గ్రేటర్ ఎన్నికలలో వేములవాడ టీఆర్ఎస్ నాయకులు ప్రచారం



రాజన్న సిరిసిల్లా, నవంబర్ 28 (నేటినిజం ప్రతినిధి):గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కూకట్‌పల్లి 122 డివిజన్ వివేకానంద నగర్లో టీఆర్ఎస్ అభ్యర్థిని మాధవరం రోజా రంగారావు మద్దతుగా వేములవాడ జడ్పీటీసీ మ్యాకల రవి , వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పిర్ మహమ్మద్ ,టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పులకం రాజు ,ప్రసాదరావు,భాస్కర్ రావు , ఏనుగు మనోహర్ రెడ్డి, మ్యాకల ఎల్లయ్య,గోస్కుల రవి ,మహమ్మద్ సలీమ్ పర్శరాములు ,వెంకటేష్ రుద్రవరం సర్పంచ్ ఉరి డి రాంరెడ్డి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు .టీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో మాట్లా డుతూ కూకట్‌పల్లి లోటిఆర్ఎస్ పార్టీ బలపరి చిన అభ్యర్థి మాధవరం రోజారంగారావును ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వివేకానంద నగర్లో శనివారం కూకట్‌పల్లి 122 ఏరియాల్లో ఇంటింటి ప్రచారంలో పాల్గొని టిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివ ృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించారు . మాధవరం రోజా రంగారావును అధిక ఓట్లతో గెలిపించండి .కూకట ్పల్లి ని అభివృద్ధి బాటలో నిలబెట్టాలని ఎ ారు అన్నారు . తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి తెలంగాణ ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు , ఆడపడుచులకు బతుకమ్మ చీరలు , కళ్యాణ ్లక్ష్మి ఇలా అనేక సంక్షేమ పథకాలు కులాలు, మతాలకు తేడాలేకుండా సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని అన్నారు . కూకట్‌పల్లి 122ఈ ఏరియాలో టీఆర్ఎస్ ప్రచారానికి అపూర్వ స్పందన లభిస్తోందని దీన్నిబట్టి చూస్తే హైద్రాబాద్ జి హెచ్ ఎం సి ఎన్నిక ల్లో టీఆర్ఎస్ ఢంకా మోగిస్తుందని అన్నారు

పేదింటి జీవితం... మృత్యువుతో పోరాటం

అనారోగ్యపు కోరలకు స్మశానానికి చేరిన కొడుకులు
మదార్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

రాజన్న సిరిసిల్లా, నవంబర్ 28 (నేటినిజం ప్రతినిధి):రాజన్న సిరిసిల్ల జిల్లా, వేమలవాడ మండలం , నాంపల్లి గ్రామం లోని ఇస్లాం నగర్ కాలనీ కి చెందిన సయ్యద్ మదార్(40) , సయ్యద్ మదార్ బీ(38) దంపతులకు ఇద్దరు కుమారులు, నలుగురు కుమార్తెలు. వీరి యొక్క చిన్న కుమారుడు సయ్యద్ యాకూబ్(10) 5 సంవత్సరాల కిందట అనారోగ్యంతో మరణించాడు. ఈ విషాదం నుండి బయట పడక ముందే వారి యొక్క పెద్ద కుమారుడు సయ్యద్ హైదర్(17) యొక్క రెండు కిడ్నీలు ఫెయిల్ అయ్యాయి. బండ పని చేసుకొని జీవించే నిరుపేద కుటుంబం అయినప్పటికీ మదార్ తమ కొడుకును తీసుకొని సంవత్సరం నుండి ఎన్నో హాస్పిటల్స్ చుట్టూ తిరిగారు. తమ ఒక్కగానొక్క కొడుకును బ్రతికించుకోవడం కోసం ఆ జంట తమ శాయశక్తులా ప్రయత్నించినప్పటికీ తమకొడుకును కాపాడుకోలేకపోయారు. శనివారం హైదర్ తనువుచాలించాడు . పూట గడవడమే కష్టంగా ఉన్న ఆ కుటుంబం తమ కొడుకును కాపాడుకోలేకపోయాం అంటూ కన్నీరుమున్నీరుగా విలపిస్తుంది. ఇద్దరు కొడుకులను పోగొట్టుకున్న ఆ తల్లి రోదన వర్ణనాతీతం. ఆ తండ్రి యొక్క మనోవేదన చెప్పలేనిది. ఇది చూసిన ప్రతి ఒక్కరి హృదయం కలచివేసింది. మదార్ కుటుంబానికి ప్రభుతం సహాయం చేసి ఆదుకోవాలని ఇస్లాం నగర్ కాలనీ వాసులు కోరుతున్నారు.

ఎన్నికలు వస్తేనే తెరాస నాయకులు కనిపిస్తారు

కరోనా సమయంలో కేంద్ర ప్రభుత్వమే సహాయం చేసింది
అందరూ ఓటు బ్యాంకుగా మారి తెరాసకు బుద్ధి చెప్పాలి
కవాడిగూడ రోడ్‌షోలో బండిసంజయ్, లక్ష్మణ్ పిలుపు

హైదరాబాద్,నవంబర్28(ఆర్ఎన్ఎ): గ్రేటర్‌లో రాజకీయ పార్టీల ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. కవాడిగూడ డివిజన్‌లో భాజపా ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు కె.లక్ష్మణ్, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ... కవాడిగూడలో అందరూ ఓటు బ్యాంకుగా మారి తెరాసకు బుద్ధి చెప్పాలని కోరారు. తెరాస నాయకులు ఎన్నికలు వస్తేనే కనిపిస్తారని విమర్శించారు. కరోనా సమయంలో కేంద్ర ప్రభుత్వమే సహాయం చేసిందని, సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్ దాటి బయటకు రాలేదన్నారు. వరదల సమయంలో మోదీ ఎందుకు రాలేదని కేటీఆర్ అడుగుతున్నారు...కానీ, కేసీఆర్ హైదరాబాద్‌లో ఉండి కూడా వరద బాధితులను పరామర్శించడానికి రాలేదన్నారు. కవాడిగూడ డివిజన్‌లో భాజపాను గెలిపిస్తే డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు కట్టిస్తాం, అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. తన సంతకం ఫోర్జరీ చేసి, నకిలీ లెటర్ సృష్టించి వరద బాధితులకు రూ.10వేల సాయం అందకుండా చేశారని ఆరోపిం చారు. భాజపా జీహెచ్ఎంసీలో గెలిచిన తర్వాత వరద బాధితులకు రూ.25వేల సాయం అందిస్తామని ప్రకటించారు. తెరాస నేతలు డబ్బులు ఇస్తే తీసుకోండి.. కానీ, భాజపాకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. వరద బాధితులను పరామర్శించేందుకు మోదీ ఎందుకు రాలేదని ప్రశ్నిస్తున్న కేటీఆర్.. హైదరబాద్ లో ఉన్న మీ నాన్న కేసీఆర్ ఎందుకు రాలేదని ప్రశ్నించారు. కరోనా సమయంలో కేంద్ర ప్రభుత్వమే సహాయం చేసిందన్నారు. వరదలు వస్తే సీఎం కేసీఆర్ ఫామ్ హౌస్ దాటి బయటకు రాలేదన్నారు. కవాడిగూడలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తామన్నారు. టీఆర్ఎస్ డబ్బులు ఇస్తే తీసుకుని బీజేపీకి కే ఓటు వేయాలన్నారు. బాత్ రూమ్‌ల దగ్గర కేటీఆర్, కేసీఆర్ ఫోటోలు పెట్టుకుంటే బాత్ రూమ్ పోయే వాళ్ళకు బాత్ రూమ్ వస్తది లేదన్నారు. కేసీఆర్ నోరు తెరిస్తే అబద్దాలు చెబుతారన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులతో కుమ్మక్కయ్యారు కాబట్టే కేసీఆర్ భారత్ బయోటెక్ కు వెళ్ళకుండా కరోనా వాక్సిన్ ను అడ్డుకునే కుట్ర చేస్తున్నాడన్నారు. కూతవేటు దూరంలో ఉన్నభారత్ బయోటెక్‌కు ఇన్ని రోజులు సీఎం ఎందుకు పోలేదన్నారు. కరోనాకు వాక్సిన్ ను తీసుకొద్దామని పీఎం ప్రధాని ప్రయత్నం చేస్తుంటే దాని పైన కూడా సీఎం చిల్లర రాజకీయాలు చేస్తున్నాడన్నారు. లక్ష్మణ్ మాట్లాడుతూ..కేంద్రం నుంచి నిధులు తెచ్చి కవాడిగూడను అభివృద్ధి చేస్తామన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నగర పర్యటనలో సీఎం కేసీఆర్‌కు ఆహ్వానం అందకపోవడంపై బీజేపీ నేత లక్ష్మణ్ వివరణ ఇచ్చారు. ప్రధాని హైదరాబాద్ పర్యటనలో వివాదమే లేదని స్పష్టం చేశారు. రాజకీయ చర్చకు ఆస్కారం ఇవ్వకూడదనే మోదీ ఎవరినీ కలవడం లేదని తెలిపారు. పీఎం టూర్‌లో సీఎం పాల్గొనే విషయం ఆత్మగౌరవం అంశం ఎలా అవుతుందని ప్రశ్నించారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కూడా ప్రధాని పర్యటనకు వెళ్లడం లేదని చెప్పారు. కేసీఆర్ పుట్టి మునుగుతుందనే ఆత్మగౌరవం అంశం తెస్తున్నారని లక్ష్మణ్ విమర్శించారు.

దేశంలో భారీగా రష్యా వ్యాక్సిన్ ఉత్పత్తి

స్పుత్నిక్ టీకా ఉత్పత్తికి అంగీకరించిన రష్యా

మాస్కో,నవంబర్28(ఆర్ఎన్ఎ): కరోనా మహమ్మారి నియంత్రణ కోసం స్పుత్నిక్ వ్ఫీ టీకాను రష్యా తయారు చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ వ్యాక్సిన్‌ను ఇండియాలో కూడా ఉత్పత్తి చేసేందుకు రష్యా అంగీకారం తెలిపింది. భారత్‌కు చెందిన హెటిరో సంస్థ.. రష్యా ప్రభుత్వంతో కలిసి ఏడాదికి సుమారు 10 కోట్ల డోసులు తయారు చేసేందుకు అంగీకారం కుదుర్చుకున్నారు. స్పుత్నిక్ ÷-ఖవీ తన ట్విట్టర్ అకౌంట్‌లో ఈ విషయాన్ని వెల్లడించింది. హెటిరో సంస్థతో పాటు రష్యన్ డైరక్టర్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ (ఆర్‌డీఐఎఫ్)లు ప్రపంచవ్యాప్తంగా టీకాను పంపిణీ చేయనున్నారు. వచ్చే ఏడాది ఆరంభంలో ఇండియాలో స్పుత్నిక్ ÷-ఖవీ టీకా ఉత్పత్తిని ప్రారంభించనున్నట్లు రష్యా తన ప్రకటనలో పేర్కొన్నది. ఇండియాలో ప్రస్తుతం స్పుత్నిక్ టీకాకు చెందిన రెరడవ, మూడవ దశ ట్రయల్స్ జరుగుతున్నాయి. వచ్చే ఏడాది మార్చిలోగా ట్రయల్స్‌ను పూర్తి చేయనున్నట్లు డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ పేర్కొన్నది.

ఇండియా నుంచే కరోనా వైరస్ వచ్చి ఉండొచ్చు : చైనా

బీజింగ్, నవంబర్ 28: చైనా మరోసారి తన వక్ర బుద్ధిని చాటుకుంది. కరోనా వైరస్‌కు ఇండియా కూడా కారణం కావచ్చని అక్కడి అధికార మీడియా నిరాధార ఆరోపణలు చేస్తోంది. వైరస్ మొదట చైనాలో కనిపించినంత మాత్రాన అది ఇక్కడి నుంచే మొదలైందని ఎలా ఆరోపిస్తారని విమర్శిస్తోంది. విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న ఆహార ఉత్పత్తుల నుంచే వుహాన్‌కు కరోనా వైరస్ వచ్చిందని వాదిస్తోంది. ఇందులో ఇండియా నుంచి వచ్చిన ఒక చేపల కన్‌సైన్‌మెంట్ కూడా ఉన్నదని, అందులోనూ కరోనా వైరస్ జాడలు కనిపించినట్లు చెబుతోంది. ఈ వైరస్ వ్యాప్తి పై ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) దర్యాప్తు మొదలుపెట్టనున్న సమయంలో చైనా ఇలాంటి ఆరోపణలు చేస్తుండటం గమనార్హం. అసలు కరోనా వైరస్ వుహాన్‌లో కనిపించిందా లేక అక్కడే పుట్టిందా అన్న అంశంపై డబ్ల్యూహెచ్‌వో విచారణ చేపట్టనుంది. చైనా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి ఝావో లిజియన్ కూడా ఇలాంటి ప్రకటనలే చేస్తున్నారు. చైనాలో కనిపించినంత మాత్రాన వైరస్ ఇక్కడే పుట్టిందని ఎలా చెబుతారంటూ ప్రశ్నిస్తున్నారు. వైరస్ ఎక్కడ పుట్టిందో తెలుసుకోవడం ఒక సంక్లిష్టమైన శాస్త్రీయ ప్రక్రియ అని అన్నారు. త్వరలోనే డబ్ల్యూహెచ్‌వో తన విచారణ మొదలుపెట్టనుంది. ఇందులో భాగంగా అమెరికా, జపాన్‌తోపాటు ఇతర దేశాలకు చెందిన పది మంది అంతర్జాతీయ నిపుణులు డబ్ల్యూహెచ్‌వోకు దర్యాప్తులో సహాయం చేయనున్నారు.

కర్ణాటకకు పొంచి ఉన్న నివర్ తుపాను ముప్పు

-దక్షిణ కర్ణాటక అంతర్ జిల్లాల్లో తీవ్ర ప్రభావం

బెంగళూరు,నవంబర్27(ఆర్ఎన్ఎ): తమిళనాడు, పుదుచ్చేరి, ఏపీలో కొన్ని ప్రాంతాలను కుదిపివేసిన నివర్ తుపాను ముప్పు కర్ణాటక రాష్ట్రానికీ పొంచి ఉంది. వాయువ్య దిశగా కదులుతున్న ఈ తుపాను ఈ రాష్ట్రం వైపు నెమ్మదిగా వస్తూ ముఖ్యంగా దక్షిణ కర్ణాటక అంతర్ జిల్లాల్లో తీవ్ర ప్రభావం చూపనుందని వాతావరణ శాఖ పేర్కొంది. దీని ప్రభావం వల్ల రాగల 48 గంటల్లో బెంగుళూరు సహా వివిధ చోట్ల ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు పడవచ్చునని అంచనా వేస్తూ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. బెంగుళూరు అర్బన్, కోలార్, చిక్ బళ్లాపూర్, తుమకూరు, మాండ్యా, రామనగర్ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించింది. రాష్ట్ర కోస్తా ప్రాంతాలకూ వాన గండం పొంచి ఉంది. ఇలా ఉండగా నివర్ సైక్లోన్ ప్రభావం కారణంగా తమ కేంద్రపాలిత ప్రాంతానికి రూ. 400 కోట్ల నష్టం వచ్చినట్టు అంచనా వేస్తున్నామని పుదుచ్చేరి సీఎం వి.నారాయణస్వామి తెలిపారు. అయితే ఇది ప్రాథమిక అంచనా మాత్రమే అన్నారు.ఇక ఏపీలో చిత్తూరు, ప్రకాశం, నెల్లూరు కడప జిల్లా